తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
23 డిసెంబర్ 2025
పేజీలు : 8
Follow :

## కేంద్ర ప్రభుత్వం గ్రామాలకు
# నేరుగా నిధులు మంజూరు చేయాలి

○పల్లెలు,పట్టణానికి పట్టుకొమ్మలుగా అభివృద్ధి చెందాలి..

○గ్రామ అభివృద్ధిలో ప్రజల మన్ననలను పొందాలి..

○ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్..





**తంగళ్ళపల్లి డిసెంబర్ 22 (జనంసాక్షి).** తంగళ్ళపల్లి గ్రామ సర్పంచ్ గా మోరా లక్ష్మీరాజం సోమవారం రోజున సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం గ్రామంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులందరికీ రాష్ట్ర ప్రభుత్వం తరపున శు భాకాంక్షలు తెలిపారు. పల్లెలు పట్టణాలకు పట్టుకొమ్మలని అన్నారు. పల్లెలను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం నేరుగా నిధులను మంజూరు చేస్తుంది. గ్రామంలో సర్పంచ్ బాధ్యత కీలకమని ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి గ్రామ సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేయాలని సూచించారు. ప్రభుత్వం నుండి వచ్చిన నిధులను ప్రజలు ఆశించిన విధంగా గ్రామాలను అభివృద్ధి చేసి ప్రజల మన్ననలను పొందాలి. ఢిల్లీ నుండి పల్లెలకు నేరుగా నిధులు సమకూరుస్తే గ్రామాలు మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర నిధులతో అవసరమైన ప్రతి చోట నిధులను వెచ్చించి పనులను పూర్తి చేయాలని అన్నారు. అనంతరం సర్పంచ్ మోర లక్ష్మీరాజం మాట్లాడుతూ గ్రామ ప్రజలు నాపై నమ్మకం ఉంచి ఓటు వేసి గెలిపించి సర్పంచ్ గా పదవిని కట్టబెట్టారని ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సదా గ్రామ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్తానని అన్నారు. అనంతరం నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పలువురు నాయకులు సర్పంచ్ తో పాటు పాలకవర్గానికి శాలువాలు,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేరళ గ్లోబల్ హైస్కూల్లో
# ఘనంగా గణిత దినోత్సవం




**రుద్రంగి డిసెంబర్ 22 (జనంసాక్షి)** రుద్రంగి మండల కేంద్రంలో గల కేరళ గ్లోబల్ హైస్కూల్లో సోమవారం గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గణిత దినోత్సవాన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులచే వివిధ రకాల గణిత శాస్త్రానికి సంబంధించిన పరికరాలను తయారుచేసి విద్యార్థులచే ప్రదర్శించారు.కరస్పాండెంట్ బాబు నంబియార్ మాట్లాడుతూ... గణితంలో విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేటట్లు బోధించాలంటే పరికరాలు ప్రదర్శనతో సులభంగా అర్థమవుతాయని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లతిక, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రజా ప్రతినిధులకు సంపూర్ణ సహకారం అందిస్తా..

○ సమస్యలు లేని పల్లెలుగా తీర్చి దిద్దండి..

○ రామగుండం ఎమ్మెల్యే మఖాన్ సింగ్..

**రామగుండం, జనంసాక్షి :** స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ లతో పాటు పాలక వర్గాలకు తాను సంపూర్ణ సహకారం అందిస్తానని.రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మఖాన్ సింగ్ అన్నారు. అంతర్గాం మండలంలో సోమవారం నూతన సర్పంచ్ లు. ఉప సర్పంచ్ లు. వార్డు సభ్యుల ప్రమాణ స్వీకరణమహోత్సవ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరై. నూతన ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపి పట్టు షాలువాలతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ. సమస్యలు లేని గ్రామాలుగా తీర్చి దిద్దాలని.గ్రామాలలో సమస్యలు ఉంటే తన దృష్టికి తెస్తే తక్షణమే పరిష్కరిస్తానని. ప్రజలు సర్పంచ్ లకు సహకరిస్తేనే గ్రామ పంచాయితీలు అభివృద్ధి చెందుతాయాన్నారు. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని. పల్లెలు అభివృద్ధి చెందినపుడే దేశం అభివృద్ధి చెందుతుందని. పట్టణాలతో పాటు. పల్లెలను అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ద్రుష్టి సాధించిందన్నారు.ఈ కార్యక్రమాలలో.ఆయా గ్రామాల నూతన సర్పంచ్ లు. ఉప సర్పంచ్ లు. వార్డు సభ్యులతో పాటు. తహసీల్దార్ తూమ్ రవీందర్ పటేల్. డిప్యూటీ తహసీల్దార్ మల్యాల తిరుపతి. ఎంపీఓ వేణుమాధవ్. ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు. ప్రజలు పాల్గొన్నారు.



# పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి

○ క్రైస్తవులకు ప్రభుత్వం అండగా ఉంటుంది: పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్చి జయరమణ రావు




**పెద్దపల్లి,డిసెంబర్ 22(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి 10వ వార్డు లోని క్రిస్టియన్స్ స్మశాన వాటిక ప్రహరీ గోడ మరియు మురికి కాలువ నిర్మాణం కోసం ?52 లక్షల రూపాయల నిధులతో మున్సిపల్ కమిషనర్ మరియు స్థానిక నాయకులతో శంకుస్థాపన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ..అనంతరం పెద్దపల్లి పట్టణంలోని సుభాష్ నగర్ 27, 28వ వార్డులల్లో రూ.93.51/- లక్షల రూపాయలతో శ్రీనిక హాస్పిటల్ నుండి సుభాష్ నగర్ చౌరస్తా వరకు నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డు సిసి డ్రైన్ నిర్మాణం మరియు ఎలక్ట్రికల్ పోల్స్ షిఫ్టింగ్ పరిశీలన చేసి పెద్దపల్లి పట్టణంలోని ఆర్డిఓ ఆఫీస్ వద్ద రూ.2.95 కోట్లతో 1700 కే ఎల్ సామర్థం గల ఆర్ సి సి ఈ ఎల్ ఎస్ ఆర్ నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు మరియు చందపల్లిలోని డబల్ బెడ్ రూమ్ ల వద్ద రూ.103.00 లక్షలతో 500 కే ఎల్ సామర్థ్యం గల ఆర్ సి సి నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ అభివృద్ధె ద్యేయంగా పనిచేయడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే సోమవారం రోజున రంగంపల్లి లోని క్రిస్టియన్ స్మశాన వాటికకు రూ.52 లక్షల నిధులతో ప్రహరీ గోడ అలాగే మురికి కాలువ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం చేసుకోవడం జరిగిందని చీకురాయి రోడ్ వేడెల్పు మరియు సెంట్రల్ లైటింగ్ తో ఆధునికరించడం తెనుగువాడ పెద్దమ్మ నగర్ నుండి పెద్ద కాలువ వరకు మరియు అవుసుల బావి నుండి చందపల్లి వరకు డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి కావస్తున్నాయి అని సంక్రాతి వరకు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకీ తీసుకరావడనికి ప్రయత్నం చేయడం జరుగుతుందని పట్టణంలోని కూరగాయల మార్కెట్ రానున్న అతి కొద్ది రోజుల్లో ప్రభుత్వ అనుమతులు రాగానే మార్కెట్ పనులు కూడా మొదలు పెడతామని అన్నారు అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లి పట్టణానికి మరో 63 కోట్ల రూపాయలు అలాగే 15 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని పట్టణంలో అన్ని వార్డుల్లో అవసరం ఉన్నచోట నిధులు ఉపయోగించి పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని అన్నారు. అనంతరం ఇటీవల సుభాష్ నగర్ లో నిర్మించిన బీటీ రోడ్డు పనులను అలాగే స్థానిక ఆర్డిఓ ఆఫీస్ లో గల పాత వాటర్ ట్యాంక్ కూల్చివేత పనులు మరియు చందపల్లి డబల్ బెడ్ రూంల వద్ద నూతనంగా నిర్మిస్తున్న 500 కే ఎల్ సామర్థ్యం గల నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది,మాజీ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు పాల్గొన్నారు.

# కమాన్‌పూర్ నూతన సర్పంచ్‌గా రంగు సత్యనారాయణ గౌడ్ ప్రమాణస్వీకారం



**మంథని, (జనంసాక్షి)** : పెద్దపల్లి జిల్లాకమాన్‌పూర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా రంగు సత్యనారాయణ గౌడ్ సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ రఫిక్ సోహెల్ తో పాటు వార్డు సభ్యులు కూడా తమ పదవులకు ప్రమాణం చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని నూతన పాలకవర్గం పేర్కొంది. గ్రామ పాలనలో పారదర్శకత, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని వారు తెలిపారు. పలువురు పండితులు రంగు సత్యనారాయణ గౌడ్ కు వేద మంత్ర ఉత్సవాల మధ్య ఆశీర్వాదం తెలియజేశారు. అనంతరం మండల కాంగ్రెస్ నాయకులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రమాణ స్వీకారం అనంతరం రంగు సత్యనారాయణ గౌడ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి కమాన్ పూర్ పురవీధుల గుండా భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

## సిద్దిపల్లె నూతన సర్పంచ్‌గా బంగారు కళ్యాణి ప్రమాణస్వీకారం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాకమాన్‌పూర్ మండలం సిద్దిపల్లె గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా బంగారు కళ్యాణి మహేష్ సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ కొత్తపల్లి సతీష్ తో పాటు వార్డు సభ్యులు తమ పదవులకు ప్రమాణం చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని నూతన పాలకవర్గం పేర్కొంది. గ్రామ పాలనలో పారదర్శకత, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని వారు తెలిపారు. కమాన్ పూర్ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులతో పాటు సిద్ది పల్లె జిపి పరిధిలోని కాంగ్రెస్ నాయకులు వారికి పూలమాలలు సాల్వాలతో ఘనంగా సత్కరించారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ప్రమాణస్వీకారం



**మల్లాపూర్, డిసెంబర్22 (జనంసాక్షి)** మండలం లోని సాతారం గ్రామంలో ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన స్థానిక సమస్త ఎన్నికల్లో గెలుపొందిన సర్పం చులను పోతవేణి నారాయణ గౌడ్ ఉప సర్పంచ్ బేటి జగన్ రెడ్డి తోపాటు పాలకవర్గ సభ్యులను గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి వినోద్ కుమార్ వారిని ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రమాణ స్వీకారం అనంతరం వారికి శాలువలతో సన్మానించారు, మిఠాయి పంపిణీ చేశారు. అనంతరం గెలుపొందిన పాలకవర్గ సభ్యులను గ్రామ వివిధ గ్రామంలోని ఈ సమస్య ఉన్న మా దృష్టికి తీసుకురా వాలని గెలుపొందిన సర్పంచ్ నారాయణ గౌడ్ తో పాటు పాలకవర్గ సభ్యులు అన్నారు.

## ఉప్పట్ల నూతన సర్పంచ్‌గా కాసిపేట వెంకటమ్మ ప్రమాణ స్వీకారం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఉప్పట్ల గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్‌గా కాసిపేట వెంకటమ్మ సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు తమ పదవులకు ప్రమాణం చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామాభి వృద్ధికి కృషి చేస్తామని నూతన పాలకవర్గం పేర్కొంది. గ్రామ పాలనలో పారదర్శకత, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని వారు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, వారి బంధువులు, శ్రేయభిలాషులు వారికి పూలమాలలు సాల్వాలతో ఘనంగా సత్కరించారు.

# సీతారాంపూర్‌లో పండుగల ప్రమాణస్వీకారం




**చిగురుమామిడి డిసెంబర్22(జనం సాక్షి):**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామంలో ఇటీవల సర్పంచ్ గా గెలుపొందిన గోగూరి లక్ష్మి మురహరి రెడ్డితోపాటు నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకారం పండుగ వాతావరణంలో జరిగింది. గ్రామంలోని అన్ని వర్గాల ప్రజల ఆశీర్వాదంతో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన గోగురి లక్ష్మి మురహరి రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవానికి గ్రామ ప్రజలతోపాటు కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు,సన్నిహితులు స్నేహితులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి శాలువాలు, మెమొంటోలతోపాటు గజమాలతో ఘనంగా సత్కరించారు.దాదాపు 20నెలల పాటు సర్పంచ్,పాలకవర్గం సభ్యులు లేకపోవడంతో గ్రామపంచాయతీ వెలవెలబోయింది.సర్పంచ్ ప్రమాణ స్వీకారం చేయగానే తాము ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ముందుకు వెళ్తామని చెప్పారు. సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేయడంతో గ్రామపంచాయతీ వద్ద పండుగ వాతావరణం నెలకొంది. పెద్ద ఎత్తున హాజరైన ప్రజలతో సందడి నెలకొంది.ప్రమాణ స్వీకారానికి హాజరైన ప్రజలకు,అభిమానులకు సర్పంచ్ భోజన ఏర్పాట్లను చేసీ అందరి మన్ననలను పొందారు.

# ఎడపల్లి మండలంలో కొలువుతీరిన కొత్త సర్పంచులు

## ఆర్భాటంగా ప్రమాణ స్వీకారాలు



**ఎడపల్లి, డిసెంబర్ 22 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలంలోని 17 గ్రామ పంచాయతీలకు గాను నూతనంగా ఎన్నికైన సర్పంచులు సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ మేరకు ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు నూతనంగా ఎన్నికైన సర్పంచు ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్ లతో ప్రమాణస్వీకారాన్ని చేయించారు. ఈ మేరకు ఏడపల్లి మండల కేంద్రంలో సర్పంచ్ కందగట్ల రామచందర్, ఉప సర్పంచ్ మచ్కూర్ గంగాధర్ తో పాటు వార్డ్ మెంబర్లకు ప్రత్యేక అధికారి ఎంపీడీవో శంకర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే వడ్డాపల్లి సర్పంచ్ కొమ్మటి సత్యం, ధర్మారం సర్పంచ్ సుందు కిషన్, బాపు నగర్ సర్పంచ్ నగునూరి అనురాధ రాజశేఖర్, దుబ్బతాండా సర్పంచ్ మంగ్య, పోచారం సర్పంచ్ నీరడి జ్యోతి రవికుమార్, ఏఆర్పి క్యాంపు సర్పంచ్ వినోద్ కుమార్, ఎమ్మెస్సీ ఫారం సర్పంచ్ నోముల జయశ్రీ శ్రీనివాస్ గౌడ్, జైతాపూర్ సర్పంచ్ నాగుల రాజు గౌడ్, మంగల్ పాడ్ సర్పంచ్ చేపూరు వీణ శ్రీనివాస్ గౌడ్, కుర్నాపల్లి సర్పంచ్ పరిగె సాయిలు, తానాకలాన్ సర్పంచ్ గెంటె అలేఖ్య శ్రీనివాస్, జానకంపేట సర్పంచ్ సుంచనకోట అనురాధ కిషన్ గౌడ్, నెహ్రూనగర్ సర్పంచ్ ముస్కాన్, ఉప సర్పంచ్ ఇమ్రాన్ ఖాన్, అంబం సర్పంచ్ గొపరి స్రవంతి సుమన్, బ్రాహ్మణపల్లి సర్పంచ్ హనుమంతు, ఉప సర్పంచ్ శేఖర్ లచే ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు ప్రమాణ స్వీకారం చేయించగా అనంతరం నూతన ప్రజా ప్రతినిధులకు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

## మండల పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ రావ్



**ఎడపల్లి, డిసెంబర్ 22 ( జనంసాక్షి ) :** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లు గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావ్ స్పష్టం చేశారు. సోమవారం ఎడపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను కలవడంతో పాటు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావ్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎడపల్లి మండలం అభివృద్ధి బాటలో పయనిస్తుందని ఈ మేరకు కోట్లాది నిధులతో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నూతన ప్రజాప్రతినిధులు ముందు ఉండడంతో పాటు గ్రామాలలో నెలకొన్న ప్రధాన సమస్యలపై దృష్టి సారించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాలను పట్టించుకున్న దాఖలాలు లేవని అయితే కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం కట్టుబడి ఉందన్నారు. గ్రామంలోని ప్రజలతో మమేకమై ప్రజాపాలన కొనసాగించాలని మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావ్ కోరారు. ఆయనతో పాటు కాంగ్రెస్ జిల్లా నాయకులు బిల్ల రామ్మోహన్, నాయకులు కరటూరి సత్యనారాయణ, కొత్తపల్లి కృష్ణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈరంటి లింగం, గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



## కల్వచర్ల నూతన సర్పంచ్ గా రేండ్ల శారద కుమారస్వామి ప్రమాణ స్వీకారం

రామగిరి, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా రేండ్ల శారద కుమారస్వామి సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు తమ పదవులకు ప్రమాణం చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని నూతన పాలకవర్గం పేర్కొంది. గ్రామ పాలనలో పారదర్శకత, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని వారు తెలిపారు. కల్వచర్ల గ్రామస్తులు, మహి ళలు, బంధువులు,పూలమాలలు సాల్వాలతో ఘనంగా సత్కరించారు.

## జాన్కంపేట్ సహకార సంఘం పర్సన్ ఇన్చార్జిగా :ఎస్ సరళాదేవి

**ఎడపల్లి, డిసెంబర్ 22 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం జాన్కంపేట్ సహకార సంఘం పర్సన్ ఇన్చార్జిగా ఎస్ సరళాదేవి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు మాజీ సహకార సంఘం చైర్మన్ మిద్దె నరేందర్ నుండి ఛార్జ్ తీసుకోవడం జరిగింది. అనంతరం మాజీ చైర్మన్ పర్సన్ ఇన్చార్జిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు సహకార సంఘం కార్యదర్శి గంగారెడ్డి, మాజీ డైరెక్టర్లు సాయిలు , బెగరి కేస్తా లక్ష్మి మరియు సిబ్బంది ప్రవీణ్, నర్సయ్యలు పాల్గొన్నారు.

## సర్పంచ్ దంపతులను సత్కరించిన స్నేహితులు



**ముత్తారం డిసెంబర్ 22(జనంసాక్షి)** ముత్తారం మండలం హరిపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా విజయం సాధించిన మెంగని సమత తిరుపతి దంపతులను స్నేతులు అభినందించారు.ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా ఘన విజయం సాధించిన నేపథ్యంలో చిన్ననాటి స్నేహితులు తిరుపతి దంపతులను ను కలిసి అభినందించారు. తమ స్నేహితుడి భార్య సర్పంచ్ గా విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గ్రామపంచాయతీ కార్యాలయం ఏర్పాటు ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని సర్పంచ్ దంపతులను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ గా గ్రామ అభివృద్ధికి పాటుపడి గ్రామ ప్రజల మన్ననలు పొందడం ద్వారా పేరు ప్రతిష్టలు సాధించాలని,భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందాలని స్నేహితులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కృష్ణ,మహేష్,తిరుపతి,ఓదెలు,శేఖర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

## కొలువుదీరిన ఉమ్మడి మానాల గ్రామపంచాయతీ పాలకవర్గాలు



**రుద్రంగి డిసెంబర్ 22 (జనం సాక్షి)** రుద్రంగి మండలం మానాల గ్రామంలో సోమవారం మానాల గ్రామ సర్పంచ్ గా బుర్ర శంకర్ గౌడ్ ప్రమాణం చేశారు. స్పెషల్ ఆఫీసర్ ఎంపీఓ రాజేశ్వర్ మానాల గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల చే ప్రమాణ స్వీకారం చేయించారు. సర్పంచ్ బుర్ర శంకర్ గౌడ్ ఉప సర్పంచ్ దాసరి అశోక్ మరియు 14 మంది వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే ఉమ్మడి మానాల అడ్డాపూర్ తాండ గ్రామ సర్పంచ్ గూగుల్లో మంజుల, ఉప సర్పంచ్ గా గుగులోత్ రమేష్, దేగావత్ తండా గ్రామ సర్పంచ్ గా సరిత, ఉపసర్పంచ్ గా బానోత్ యశోద, చింతామణి సర్పంచ్ గా గుగులోత్ సింధుజ, ఉపసర్పంచ్ గా గుగులోత్ బలరాం నాయక్, బడి తండా గ్రామ సర్పంచ్ గా మాలోత్ రాందాస్, ఉప సర్పంచ్ గా గుగులోత్ సరోజ, సర్పంచ్ తండ గ్రామ సర్పంచ్ గా మాలోత్ రజిత, ఉప సర్పంచ్ గా గుగులోత్ కైక, రూప్ల తండా గ్రామ సర్పంచిగా భూక్య జవహర్ నాయక్, ఉపసర్పంచ్ గా తిరుపతి, గైదిగుట్ట గ్రామ సర్పంచ్ గా ఇస్లావత్ కిషన్, ఉపసర్పంచ్ గుగులోత్ కుమార్, వీరును తండా గ్రామ సర్పంచ్ గా గుగులోతు మంజుల, ఉప సర్పంచ్ గా లావుడియా గంగాధర్ ల తో పాటు ఆయా గ్రామాల వర్డు సభ్యుల ను స్పెషల్ స్పెషల్ ఆఫీసర్ తాసిల్దార్ పుష్పలత తోపాటు ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు ప్రమాణ స్వీకారం చేయించారు.

## కొత్త సర్పంచ్ లను సన్మానించిన మాజీ కార్పొరేటర్ మురళి గౌడ్



**చిగురుమామిడి డిసెంబర్ 22(జనంసాక్షి):**ఇటీవల జరిగిన ఎన్నికల్లో సర్పంచ్ లుగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన మండలంలోని సీతారాంపూర్ గ్రామ సర్పంచ్ గోగురి లక్ష్మీ మురాహరి రెడ్డి లను, లంబాడి పల్లె సర్పంచ్ కాటం సంప త్ రెడ్డిని,ఉపసర్పంచ్ నక్క ఓదెల యాదవ్ ను,యూసుఫ్ గూడా మాజీకార్పొరేటర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం మురళీకృష్ణ గౌడ్ సోమవారం శాలువాలు కాప్పి ఘనంగా సత్కరిం చారు.ఈ సందర్భంగా గెలుపొందిన సర్పంచ్ లకు మురళి గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.గ్రామాల అభివృద్దె ధ్యేయంగా ప్రజలతో కలిసి పని చేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మురళి గౌడ్ వారికి సూచించారు.మురళి గౌడ్ వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోటు మల్లారెడ్డి,ఉన్నారు.

## నాగారం నూతన సర్పంచ్‌గా బెల్లంకొండ శ్రీదేవి ప్రమాణ స్వీకారం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం నాగారం గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్‌గా బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణ రెడ్డి సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు తమ పదవులకు ప్రమాణం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని నూతన పాలకవర్గం పేర్కొంది. గ్రామ పాలనలో పారదర్శకత, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని వారు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, బంధువులు, వారికి పూలమాలలు సాల్వాలతో ఘనంగా సత్కరించారు.

## సిద్ధార్థ హై స్కూల్‌లో ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు



**చొప్పదండి, డిసెంబర్ 22 (జనం సాక్షి ):** చొప్పదండిలోని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా జాతీయ గణితశాస్త్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి శ్రీనివాస రామానుజన్ గారి చిత్రపటానికి పూలమాలను సమర్పించి వేడుకలను ప్రారంబించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గణిత శాస్త్రం అనేది ప్రతి విద్యార్థి నిత్య జీవితంలో భాగమని సూచించారు. మన నిత్యజీవితంలో ఎన్నో అంశాలలో గణిత శాస్త్రం ముడివడి ఉన్నదని తెలియజేశారు. గణిత శాస్త్రాన్ని ఉపయోగించకుండా మనం ఏ పనులను నిర్వర్తించలేమని అన్నారు. అలాంటి గణిత శాస్త్రాన్ని ఉపాధ్యాయులు చెప్పే అంశాలను విద్యార్థులు వింటూ ఎంతో శ్రద్ధతో సాధన చేస్తే సులభంగా నేర్చుకోవచ్చునని అన్నారు. గణిత శాస్త్రాన్ని చక్కగా నేర్చుకుంటే ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని అన్నారు. అనంతరం వివిధ తరగతుల విద్యార్థులు గణిత శాస్త్రానికి సంబంధించిన వివిధ ప్రాజెక్టు అంశాలను చక్కగా తమదైన రీతిలో వివరించారు. ప్రాజెక్టు అంశాలను చక్కగా ప్రదర్శించిన విద్యార్థులను చైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్ మేడం, విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిలో ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు




**రాయికల్ డిసెంబర్ 22 (జనం సాక్షి):**రాయికల్ పట్టణంలోని ప్రగతి విద్యాసంస్థలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన 200కు పైగా వర్కింగ్ మోడల్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. గణిత శాస్త్రానికి సంబంధించిన త్రికోణమితి, ఎత్తులు%-%దూరాలు కొలిచే విధానం, వివిధ ఫార్ములాలు, ఏటీఎం నమూనా తయారీ, బేసి%-%సరి సంఖ్యలు కనుగొనే పద్ధతి,ఇండియన్ కరెన్సీ వంటి అంశాలపై విద్యార్థులు సృజనాత్మక మోడల్స్‌ను ప్రదర్శించారు.విద్యార్థుల గణిత నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం భారత గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించింది. అనంతరం కేక్ కట్ చేసి గణిత శాస్త్రం ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా సీనియర్ గణిత ఉపాధ్యాయులను సన్మానించారు.పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ,..“గణిత శాస్త్రం విద్యార్థుల్లో తార్కిక ఆలోచన శక్తిని పెంపొందిస్తుంది. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంచి, భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగడానికి దోహదపడతాయి” అని తెలిపారు.ఈ వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో ఉత్సాహంగా సాగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమీ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగో వార్డ్ లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసిన వార్డ్ మెంబర్ రాజు



**ముస్తాబాద్ డిసెంబర్ 22( జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం పేర్ల మద్ది గ్రామంలో నాలుగో వార్డులో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట నెరవేరుస్తున్న నాలుగో వార్డ్ మెంబర్ కుమ్మెట రాజు మాట్లాడుతూ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం వార్డులో రెండువైపులా సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. వార్డులో అనుమాన వ్యక్తులు తిరుగుతున్న వారిని గుర్తుపట్టొచ్చు అందుకనే సిసి కెమెరాలు ప్రజల కోరిక మేరకు ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో బైతి నవీన్, మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు కొమ్మెట దుర్గయ్య, కాలనీవాసులు గ్రామస్తులు పాల్గొన్నారు

## జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



**సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 22 (జనం సాక్షి)**సిరిసిల్లలోని నెహ్రూ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్ మాట్లాడుతూ గణిత దినోత్సవ ప్రాధాన్యతను, గణితానికి శ్రీనివాస రామానుజన్ చేసిన సేవలను వివరించారు అలాగే విద్యార్థులు తయారు చేసిన మాథ్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించడం జరిగింది. తరువాత విద్యార్థులకు క్విజ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నందిని,లావణ్య, వేదప్రకాష్, కరుణ, చందన, ప్రవళిక పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చెస్ విజేతలుగా బోధన్ గురుకుల విద్యార్థులు



**బోధన్, డిసెంబర్ 22 ( జనంసాక్షి ) :** జనగామ జిల్లా కేంద్రంలో ఈ నెల 17నుండి 20వరకు నిర్వహించిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల 11వ రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో బోధన్ గురుకులం విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వ్యాయమ ఉపాధ్యాయులు మోతిలాల్ తెలిపారు. జనగామలో నిర్వహించిన ఈ పోటీల్లో చెస్ అండర్-14 విభాగంలో ఎంబ.శివకుమార్, అండర్-17 విభాగంలో జంగం. రవివర్మలు ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానాలను కైవసం చేసుకున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ మేరకు సోమవారం పాఠశాలలో ఏర్పాటు పేరు తీసుకువచ్చిన క్రీడాకాలను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిడి మోతిలాల్, పిఈటి జ్ఞానేశ్వర్, ఉపాధ్యాయులు రమేష్, చారి తదితరులు ఉన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ

**ముత్తారం డిసెంబర్ 22(జనంసాక్షి)**ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి సోమవారం గ్రామ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం నిర్వహించిన అనంతరం సర్పంచ్ చిలువేరి జ్యోతి లక్ష్మణ్ భూమి పూజ చేశారు.ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన రోజున రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో నిధులు మంజూరుతో నూతన భవన నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం కావాలన్నా కలను మంత్రి సహకారంతో తీరానున్నదని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోపాటు వార్డు సభ్యులు గ్రామస్తు లు తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన కొత్త పాలకవర్గాలు





**కోనరావుపేట(జనంసాక్షి):**
కోనరావుపేట మండల కేంద్రంలో ఎంపీడీవో స్నిగ్ధ రెడ్డి ఆధ్వర్యంలో కొనరావుపేట గ్రామ పాలకవర్గం ఏర్పాటైంది. సర్పంచ్‌గా మస్కూరి కాశీరాం, ఉప సర్పంచ్‌గా జింక రేవతి, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ విధంగా సర్పంచ్ మస్కూరి కాశీరాం మాట్లాడుతూ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల సహకారంతో అనుభవజ్ఞులైన నాయకులతో కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అందరికీ అందుబాటులో ఉంటానని గ్రామ ప్రజల అందరితో కలిసి గ్రామంలో అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు శ్రీనివాస్ మాట్లాడుతూ సర్పంచ్ ఉప సర్పంచ్ సహకారంతో అందరం కలిసికట్టుగా గ్రామ అభివృద్ధికి పాటుపడతామని అన్నారు.

**శివంగలపల్లె గ్రామంలో..**
కోనరావుపేట మండలంలోని శివంగలపల్లె గ్రామంలో నూతన పాలకవర్గం ఏర్పాటైంది. గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్‌గా అంబటి చైతన్య, ఉప సర్పంచ్‌గా పుట్ట లావణ్య వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా అంబటి చైతన్య మాట్లాడుతూ ఉప సర్పంచ్ పుట్ట లావణ్య వార్డు సభ్యుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అందరికీ అందుబాటులో ఉంటానని అన్నారు ప్రమాణ స్వీకార మహోత్సవంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆవిర్భావ వేడుకల కుదింపుపై ఏఐటీయూసీ అగ్రహం

### నేడు నల్లబ్యాడ్జీలతో నిరసన

**యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 22 (జనంసాక్షి) :**
సింగరేణి ఆవిర్భావ వేడుకలను జీఎం కార్యాలయానికే పరిమితం చేయడాన్ని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఆర్జీ-2 బ్రాంచి కార్యదర్శి జీగురు రవీందర్ తప్పుబట్టారు. సోమవారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 23న 11 ఏరియాల్లో అంగరంగ వైభవంగా నిర్వహించే వేడుకలను ఈసారి నిరాడంబరంగా జరుపడం సరికాదన్నారు. కార్మికుల ఉత్సాహాన్ని దెబ్బతీసేలా సింగరేణి యజమాన్యం వ్యవహరిస్తోందని విమర్శించారు. గతంలో అన్ని ఏరియాల్లో లక్షలపైగా నిధులను మంజూరు చేసేదని గుర్తు చేశారు. ఇప్పుడు ఆర్జీ-2 ఏరియాకు కేవలం 55వేలతో వేడుకలను నిర్వహించాలని యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు, ఆ నిధులు ఏ మూలకు సరిపోవన్నారు. అన్ని ఏరియాల్లో ఘనంగా ఆవిర్భావ వేడుకలను నిర్వహించాలని గుర్తింపు సంఘంగా డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు ఎల్. ప్రకాష్, కంది రాజరత్నయ్య, బి. అన్నారావు, బుర్ర తిరుపతి, కుమారస్వామి, వెంకటస్వామి, శ్రీనివాస్, నరేష్, జితేందర్, కృష్ణ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# లింగంపల్లి సర్పంచ్‌గా సామ తిరుపతి రెడ్డి ప్రమాణ స్వీకారం

**ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



**వేములవాడగ్రామీణం,డిసెంబర్22(జనం సాక్షి)**
వేములవాడ గ్రామీణ మండలంలోని లింగంపల్లి గ్రామ నూతన సర్పంచ్‌గా సామ తిరుపతి రెడ్డి సోమవారం అత్యంత వైభవంగా ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ వేడుకకు వేములవాడ ఎమ్మెల్యే, తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, నూతన సర్పంచ్, పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అధికారుల సమక్షంలో తిరుపతి రెడ్డి సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించారు. ?లింగంపల్లి గ్రామానికి సామ కుటుంబం చేస్తున్న సేవలు ఈ సందర్భంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గతంలో తిరుపతి రెడ్డి భార్య సామ కవిత సర్పంచ్‌గా పనిచేసి గ్రామాభివృద్ధిలో తనదైన ముద్ర వేశారు. ఇప్పుడు అదే బాధ్యతను ప్రజలు తిరుపతి రెడ్డికి అప్పగించడం విశేషం. భార్య అధికారాన్ని అందిపుచ్చుకుని, మళ్లీ అదే పదవిలో గ్రామానికి సేవ చేసే అదృష్టం తిరుపతి రెడ్డికి లభించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ?ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. లింగంపల్లి గ్రామంలో వారు చేస్తున్న సేవలే తిరుపతి రెడ్డిని ఈ స్థానంలో నిలబెట్టాయని కొనియాడారు. సర్పంచ్, వార్డు సభ్యులు సమన్వయంతో పనిచేసి లింగంపల్లిని మండలంలోనే మేటి గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. గ్రామాభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరులో తాను ముందుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ?సర్పంచ్ సామ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. గతంలో తన భార్య కవిత హయాంలో జరిగిన అభివృద్ధి పనులను కొనసాగిస్తూ, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**వేములవాడ, డిసెంబర్ 22(జనంసాక్షి):**
వేములవాడ మున్సిపల్ పరిధిలోని 3 వ వార్డు ఏం, పి, పి, ఎస్ అయ్యోరుపల్లి ప్రభుత్వ పాఠశాలలో భారతీయ గణిత శాస్త్రవేత్తశ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బారాజు రమణారెడ్డి మాట్లాడుతూ గణిత ప్రాముఖ్యతపై ఉపాధ్యాయుల ప్రసంగాలు విద్యార్థులచే గణిత నమూనాలు, చార్ట్ ప్రదర్శనలు, పూసల చట్రం, సంఖ్యా ఆటలు, సమస్య పరిష్కార కార్యకలాపాలు, గణితంపై ఆసక్తి పెంపొందించే క్విజ్ పోటీలునిర్వహించామన్నారు. గణితం మన దైనందిన జీవితంలో అనివార్య భాగమని, విద్యార్థుల్లో తార్కిక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడంలో గణితానికి కీలక పాత్ర ఉందని అన్నారు.



## ఎడ్లబండ్లపై ఇసుక తరలింపుకు అనుమతులు ఇవ్వండి

**వేములవాడ (జనంసాక్షి):**
ఏఐటీయూసీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఇసుక -మొరం కు అనుమతి ఇవ్వాలని, గత 20 సంవత్సరాలు గా ఎడ్ల బండ్ల పై ఇసుక జారవేస్తూ జీవనం సాగిస్తున్న వారికి సైతం అనుమతులు ఇవ్వాలని ఆర్ ,ఐ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక -మొరం రోజు అనుమతులు లేక పోవడం తో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, గృహ యాజమాన్యం అధిక ధరలతో ఆర్థిక భారం పెరుగుతోందని, భవన నిర్మాణ కార్మికులకు సైతం పని దొరకడం లేదని అన్ని రంగాల కార్మికులకు న్యాయం చేకూరేలా ప్రతిరోజూ అనుమతి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ. వేణు, జిల్లా ఏఐటీయూసీ నాయకురాలు కె .వి. అనసూర్య,పిల్లి నర్సయ్య, అన్నారపు. నాగభూషణం, కొండ. వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**వేములవాడ, డిసెంబర్ 22(జనంసాక్షి):**
వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ సరస్వతి బ్లాక్లో సోమవారం రోజు ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 22 జాతీయ గణిత దినోత్సవంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల యందు పిల్లలు గణిత దినోత్సవంను ఉపాధ్యాయుల పర్యవేక్షణలో అత్యంత వైభవంగా నిర్వహించి సంఖ్యా సిద్ధాంతం, అనంత శ్రేణులు, గణిత విశ్లేషణ రంగాలలో ఆయన చేసిన అసాధారణ సేవలను గుర్తించడం జరిగింద న్నారు, అలాగే విద్యార్థుల్లో గణిత శాస్త్రం ప్రాముఖ్యతను పెంపొందించడం ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంను నిర్వహించడం పట్ల పాఠశాల డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ, స్కూల్ ప్రిన్సిపల్ , అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.




## శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

**వేములవాడ ఏఎస్పీగా రుత్విక్ సాయి బాధ్యతలు స్వీకరణ**




**వేములవాడ, డిసెంబర్ 22(జనంసాక్షి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ సబ్ డివిజన్ అదనపు పోలీస్ సూపరింటెండెంట్ (ఏఎస్పీ)గా రుత్విక్ సాయి ఐపీఎస్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. విధుల్లో చేరిన అనంతరం ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆయనకు శుభాకాంక్షలు తెలిపి, పుష్పగుచ్ఛం అందజేసి విధుల్లోకి ఆహ్వానించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఏఎస్పీ రుత్విక్ సాయి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా వేములవాడ పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు పర్యవేక్షిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొని నూతన ఏఎస్పీకి అభినందనలు తెలిపారు.



## స్వర్గీయ కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతి వేడుకలు

**యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 22 (జనంసాక్షి) :** రామగుండం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోతుకు అవినాష్ ఆధ్వర్యంలో గడ్డం వెంకటస్వామి వర్ధంతి సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల కష్టం తెలిసిన వ్యక్తియని, కార్మికుల శ్రమ తెలిసిన నాయకుడు, చిన్న వయసు నుంచి చివరి శ్వాస వరకు తెలంగాణ కొరకు పాటుపడిన మహనేత కొనియాడారు. ఎంత ఎత్తు ఎదిగిన పేదవాడి కోసమే ఆరాటపడిన కార్మికుడు సింగరేణి కార్మికులకు పెన్షన్లు రావడానికి కృషి చేశారని తెలిపారు. దళితులను ఊరి చివరి నుంచి ఊరి మధ్యకు తీసుకువచ్చిన దళిత నేత కాకా నీడ లేని వారికి నీడ కల్పించి బతుకుపై భరోసా కల్పించిన గొప్ప వ్యక్తి వెంకటస్వామి నిజాంపై పోరాటం గైర్ ముల్కీ ఉద్యమం 1969 నుంచి 2014 వరకు తెలంగాణ ఉద్యమాలలో పాల్గొన్న ఒకే ఒక్కడు గడ్డం వెంకటస్వామి చివరి శ్వాస వరకు తెలంగాణ కొరకు పాటుపడిన మహానేతయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు జక్కుల దామోదర్ రావు, సదానందం, గడ్డం తిరుపతి యాదవ్, నాచగోని దశరథం గౌడ్, మార్క రాజు, మల్లారెడ్డి తిరుపతిరెడ్డి సారయ్య నాయక్, రాజేష్, పూజారి రాకేష్, మారం కుమార్, బొల్లం రాజు, తాటిపల్లి దేవయ్య, సతీష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

### పట్టణ పెటిక సంఘం అధ్యక్షుడిగా మండి సాయిప్రణీత్



**యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 22 (జనంసాక్షి) :** పట్టణ పెటిక సంఘం అధ్యక్షుడిగా మండి సాయిప్రణీత్ ఎన్నుకున్నారు. పురగిరిక్షత్రియ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు లగిశెట్టి చంద్రమౌళి, బత్తుల రమేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అనంతరం కాలని పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా లగిశెట్టి చంద్రమౌళి, అధ్యక్షుడిగా మండి సాయిప్రణీత్, ప్రధాన కార్యదర్శిగా గోపతి రమేష్, ఉపాధ్యక్షులుగా రావుల సందీప్, కోశాధికారిగా దుండె ప్రశాంత్, జాయింట్ సెక్రటరీగా బుద్దె రాములను ఎన్నుకున్నట్లు సంఘం బాధ్యులు తెలిపారు. నూతన కమిటీ సభ్యులు కుల అభివృద్ధికి పాటుపడుతామని తెలిపారు. ఈ సమావేశంలో లగిశెట్టి ప్రకాష్, చంద్రయ్య, గొర్ల వెంకటరమణ, కిలిశెట్టి సాయికృష్ణ, గోపతి కుమార్, మహేందర్, చల్లా మల్లేష్, దాసరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన తాండ్రియాల ప్రధానోపాధ్యాయుడు గుండు విజయకుమార్

**కథలాపూర్, డిసెంబర్ 22,(జనం సాక్షి)** కథలాపూర్ మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ ని కొలన్ గారిచే మరియు డిఈఓ జగిత్యాల గారిచే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఎంపీపీఎస్ తాండ్రియల్ ప్రధానోపాధ్యాయులు గుండు విజయ్ కుమార్ ని మండల విద్యాశాఖ అధికారి లోకిని శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించడం జరిగింది.





## సబితం నూతన సర్పంచ్‌గా నూనె సరోజన-రమేష్ ముదిరాజ్ ప్రమాణస్వీకారం

**పెద్దపల్లి,డిసెంబర్ 22(జనంసాక్షి) :** సబితం గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా నూనె సరోజన-- రమేష్ ముదిరాజు సోమవారం అధికారికంగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ ఇండ్ల మహేందర్ తో పాటు వార్డు సభ్యులు , పులిపాక సదానందం, పులిపాక మనోజ, అధికారుల అధికారుల సంధ్య, ఇండ్ల తేజస్విని, గుమ్మడి రాజేంద్రప్రసాద్, పోలు దాసరి అంజి, రజియా సుల్తాన, సుద్దాల లత, ఆకుల సతీష్ కుమార్, కూడా తమ పదవులకు ప్రమాణం చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని నూతన పాలకవర్గం పేర్కొంది. గ్రామ పాలనలో పారదర్శకత, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకుసాగుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చుంచు సదయ్య పంచాయతీ సెక్రెటరీ యాకూబ్,, సామాజిక సేవకులు ఊదరి లక్ష్మణ్, పెద్దలు, రాజేశం, రాములు,

## పిట్టల ఎల్లయ్య పల్లె పాలకవర్గానికి బీసీ సంక్షేమ సంఘం సన్మానం



**పెద్దపల్లి,డిసెంబర్ 22(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా,ఓదెల మండలం,పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ పిట్టల రవికుమార్,ఉప సర్పంచ్ పెండెం శ్రీకాంత్ మరియు వార్డు సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ కందుల అశోక్ పటేల్ నూతన పాలకవర్గాన్ని ఘనంగా సత్కరించారు.ఆయన సర్పంచ్,ఉప సర్పంచ్ మరియు ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డు సభ్యులందరికీ పుష్పగుచ్ఛాలని అందజేసి,శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కందుల అశోక్ పటేల్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నాంది పలికేలా పాలకవర్గం మొత్తం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం శుభపరిణామమని పేర్కొన్నారు.గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి నూతన సర్పంచ్,ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.నూతన పాలకవర్గం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి, గ్రామంలో మౌలిక వసతులు,పారిశుధ్యం,విద్య,ఆరోగ్యం వంటి రంగాలను మెరుగుపరచాలని కోరారు.నూతన సర్పంచ్ పిట్టల రవికుమార్ తమ గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు,యువకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



## పెంచికల్ పేట్ నూతన సర్పంచ్‌గా పల్లె మాధవి ం నారాయణ యాదవ్ ప్రమాణస్వీకారం

**పెద్దపల్లి,డిసెంబర్ 22(జనంసాక్షి) :** పెంచికల్ పేట్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా పల్లె మాధవి-- నారాయణ యాదవ్ సోమవారం అధికారికంగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు కూడా తమ పదవులకు ప్రమాణం చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో నూతన ఉపసర్పంచ్ చొప్పరి శేఖర్ . వార్డు సభ్యులు పిడుగు స్వప్న, దొంతుల అఖిల్, ఇరుగురాల పరమేశ్వర్, కుంభం స్వాతి, యాగంటి మనోహర్, కుంభం అనిల్, చిమ్మనవేన దేవిక, అంతర్పుల రాజమ్మ, పొలవైన రాజు, మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, పంచాయతీ సెక్రెటరీ ప్రవళిక, సీనియర్ అసిస్టెంట్ వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### గాయత్రి విద్యానికేతన్‌లో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో గణిత శాస్త్రవేత్త, మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం (గణితశాస్త్రం రోజు ) ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మరియు కరస్పాండెంట్ మేడమ్ రజిని దేవి రిబ్బన్ కటింగ్ చేసి కార్యక్రమాన్ని సమర్థవంతంగా ప్రారంభించారు.ఈ వేడుకల్లో 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని వివిధ గణిత ప్రదర్శనలు (గణిత ఎగ్జిబిట్స్ ) ఏర్పాటు చేశారు. విద్యార్థులు హృదయపూర్వకంగా "తేదీ ద్వారా రోజు తెలుసుకోవడం "వయస్సు లెక్కింపు", "గణిత పజిల్స్ " వంటి ప్రదర్శనలను రూపొందించారు. ఈ ప్రదర్శనల ద్వారా విద్యార్థులు ప్రాక్టికల్ విధానంలో గణితాన్ని అవగాహన చేసుకుంటూ తార్కిక ఆలోచన, లాజికల్ థింకింగ్, సమస్య పరిష్కార నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు.ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయుల సహకారం, విద్యార్థుల ఉత్సాహం, తల్లిదండ్రుల భాగస్వామ్యం కార్యక్రమానికి మరింత వన్నె తెచ్చాయి.ఈ తరహా గణిత ఆధారిత కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు తెలిపారు.ఈ గణిత ప్రదర్శనలు తల్లిదండ్రులను, సందర్శకులను ఎంతగానో ఆకర్షించాయి.ఈ వేడుకల్లో ప్రిన్సిపల్ విజయ్ ,వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక, గణిత ఉపాధ్యాయులు రాజ్ కుమార్ , నవ్య ,సుష్మ, దీపిక, సుప్రియ,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇంచార్జ్ఒడితల ప్రణవ్ బాబు



**వీణవంక డిసెంబర్ 22( జనం సాక్షి)** వీణవంక మండలంలోని గ్రామాలలో మామిడాలపల్లి లో గ్రామ సర్పంచ్ శ్రీ రామోజీ చంద్రమౌళి,లక్ష్మక్కపల్లి గ్రామ సర్పంచ్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, రెడ్డి పెల్లి గ్రామ సర్పంచ్ కర్ర విజయ భగవాన్ రెడ్డి గ్రామాలలో సోమవారం నూతనంగా ఎన్నికైన సర్పంచుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ బాబు సర్పంచుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన సర్పంచులకు,ఉప సర్పంచ్ లకు వార్డ్ మెంబర్లకు శాలువాతో ఘనంగా సన్మానించారు,వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ బాబు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని సర్పంచులు ప్రజలతో సమన్వయంగా పనిచేస్తూ ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని సూచించారు.గ్రామాల్లో మౌలిక వసతులు అభివృద్ధి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు ఎండి సాహెబ్ హుస్సేన్,గంగాడి తిరుపతి రెడ్డి,తోపాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాకా సేవలు మరువలేనివి..

## కాక ఆశయ సాధన కోసం కృషి చేయాలి

### మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్

**సుల్తానాబాద్,డిసెంబర్ 19(జనంసాక్షి) :**
స్వర్గీయ మాజీ కేంద్ర మంత్రివర్యులు గడ్డం వెంకటస్వామి సేవలు మరువలేను అని కాకా ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ అన్నారు. సోమవారం కాకా వర్ధంతిని పురస్కరించుకొని గడ్డం వెంకటస్వామి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ మాట్లాడుతూ తన చిరకాల స్వప్నం అయిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ నేతగా ఉన్న గడ్డం వెంకటస్వామి క్రియాశీలక పాత్ర పోషించారని కొనియాడారు. కాకా ఆశయ సాధన కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని, ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత సజ్జద్, కాంగ్రెస్ నాయకులు,గాజుల రాజమల్లు, ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు నీరటి శంకర్, ఏరుకొండ తిరుపతి, శ్రీనివాస్, కనుకయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### - అదనపు కలెక్టర్ డి.వేణు

### - ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్

**పెద్దపల్లి,డిసెంబర్ 22(జనంసాక్షి) :**
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని ×అదనపు కలెక్టర్ డి.వేణు× సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ×అదనపు కలెక్టర్ డి.వేణు× సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన మౌనిక వారధి ద్వారా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖలో ఖాళీగా ఉన్న స్టోర్ కీపర్ ఉద్యోగం తనకు కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి కి చెందిన బండి దేవమ్మ గృహ జ్యోతి పథకం తమకు అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపీడీవోకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన గుంపుల సతీష్ తాను దివ్యాంగుడునని తనకు మూడు చక్రాల వాహనం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన డి. స్వప్న డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కావాలని దరఖాస్తు చేసుకోగా పిడి హౌజింగ్ రాస్తూ అవకాశం మేరకు పరిశీలించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థుల కంటి పరీక్ష స్క్రీనింగ్ కార్యక్రమం

### హాజరైన జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్

**సుల్తానాబాద్,డిసెంబర్ 19(జనంసాక్షి) :**
సోమవారంగర్రెపల్లి లోని మోడల్ స్కూల్ లో నిర్వహించిన విద్యార్థుల కంటి పరీక్షల (స్క్రీనింగ్) కార్యక్రమం ను పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కంటి పరీక్షలు అన్ని పాఠశాల లో నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. కంటి సమస్యలున్న వారిని గుర్తించి సమస్యలను సరిచేయడం ( రిఫ్రాక్టివ్ ఎర్రర్ లను సరి చేయుట), సరిచేయలేని కంటి సమస్యలున్న వారిని ఉన్నత ఆసుపత్రిలో చికిత్స చేయించడం జరుగుతుంది అని అన్నారు.తదనంతరం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, సుల్తానాబాద్ లో జరిగిన ఫైర్ సేఫ్టీ మాక్ డ్రిల్ యందు పాల్గొన్నారు. మాక్ డ్రిల్ ను డాక్టర్ సిరి చందన నిర్వహించారు.ఈ కార్యక్రమంలలో వీరి వెంట ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ బి శ్రీరాములు, ఆప్తాల్మిక్ ఆఫీసర్ అజయ్ కుమార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, సిబ్బంది సి ఎచ్ సి సుల్తానాబాద్ యందు మెడికల్ సూపరింటెండ్ డా.రమాదేవి, ఇతర డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## మండలంలో కొలువుదీరిన సర్పంచులు

### కాట్నపల్లి లో ఓగుల పూజ, గర్రెపల్లిలో వీరగోని రమేష్ ప్రమాణ స్వీకారం



**సుల్తానాబాద్,డిసెంబర్ 19(జనంసాక్షి) :**
రెండవ సాధారణ సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు సోమవారం పదవి బాధ్యతలు చేపట్టి ప్రమాణ స్వీకారం చేశారు. మండలంలోని కాట్నపల్లి గ్రామంలో ఓగుల పూజా రాజేందర్, నరసయ్య పల్లి లో జూపల్లి తిరుమలరావు, బొంతకుంట పల్లిలో శ్రీరంగారావు, నీరుకులలో కాంపల్లి సతీష్, గర్రెపల్లిలో వీరగోని రమేష్ గౌడ్, ఐత్ రాజు పల్లి లో దీకొండ భూమేష్, దుబ్బ పల్లి లో ఉమ్మెత్తుల శోభా రవీందర్ రెడ్డి, గొల్లపల్లి గ్రామంలో కొత్తూరు స్వరూప రవీందర్, సంబయపల్లిలో గుడికందుల భాగ్యలక్ష్మి, నారాయణరావు పల్లెలో నామని రాజిరెడ్డి, తొగ రాయిలో చిలుక స్రవంతి సతీష్, కనుకులలో కర్రె కవిత కుమారస్వామి, అల్లిపూర్ లో కోడాటి సాయికిరణ్, రేగడి మద్దికుంట లో బోయిన లావణ్య శ్రీనివాస్, చిన్న బొంకుర్ లో అబ్బోజు కవిత, మియాపూర్ లో మేకల పోచాలు యాదవ్, చిన్నకల్వల లో ఎరుకొండ స్రవంతి రమేష్, నారాయణపూర్ లో గుడుగుల సతీష్ కొదురుపాకలో సట్టు ఉత్తమ కుమారి మంచరామి లో ఉప్పు లక్ష్మీ తిరుపతి కదంబ పూర్ లో కర్రే గట్టయ్య కందునూరి పల్లిలో చొప్పరి శైలజ అంజయ్య రాముని పల్లిలో సబ్బని అనసూర్య భూపతిపూర్ లో పోచంపల్లి చిన్నయ్య, గట్టేపల్లి సర్పంచ్ గా ఉండేటి దేవేందర్,దేవునిపల్లి సర్పంచ్ గా అట్ల కుమార్,సర్పంచులుగా ప్రమాణ స్వీకారం స్వీకరించిన అనంతరం పదవి బాధ్యతలను చేపట్టారు. పలు కార్యక్రమాలలో ఎంపీడీవో దివ్య దర్శన్ రావు తహసిల్దార్ బషీరుద్దీన్ ఎంపిఓ సమ్మిరెడ్డి ఎంఈఓ రాజయ్య ఏవో పైడితల్లి నాయబ్ తాసిల్దార్ రాకేష్ తో పాటు ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు. ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.



## సుల్తానాబాద్ సింగిల్ విండో అఫీషియల్ పర్సన్ ఇన్చార్జిగా ఎన్ వెంకటేశ్వర్లు

**సుల్తానాబాద్,డిసెంబర్ 19(జనంసాక్షి) :**
సింగిల్ విండో చైర్మన్ ల పదవి కాలం ముగియడంతో ప్రభుత్వం నూతనంగా ఇన్చార్జిలను నియమించింది. సుల్తానాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అఫీషియల్ పర్సన్ ఇన్చార్జిగా అసిస్టెంట్ రిజిస్ట్రర్ వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టడానికి విచ్చేసిన వెంకటేశ్వర్లుకు సంఘం సీఈవో బూరుగు సంతోష్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం బోకియో ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ సీఈవో బూరుగు సంతోష్ శ్యామ్, రాజు, సహకార సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సుద్దాలలో ఓజ్జ సంపత్ యాదవ్ భారీ విజయోత్సవ ర్యాలీ

### అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు



**సుల్తానాబాద్,డిసెంబర్ 19(జనంసాక్షి) :**
మండలంలోని సుద్దాల గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఓజ్జ సంపత్ యాదవ్ సోమవారం ప్రమాణ స్వీకారోత్సవం,పదవి బాధ్యతలు చేపట్టడంతో సుద్దాల గ్రామానికి చెందిన అన్ని వర్గాల యువత ప్రజలు పెద్ద ఎత్తున సర్పంచ్ ఓజ్జ సంపత్ యాదవ్ కు మద్దతుగా భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఓజ్జ సంపత్ యాదవ్, ఓజ్జ శ్రీనివాస్ యాదవ్, మాట్లాడుతూ సుద్దాల గ్రామానికి పెద్ద విజయం జరిగిన రోజని అన్నారు. ఎన్నో శక్తులు బీసీలను ఓడించాలని సర్వశక్తులు ప్రయత్నించిన సుద్దాల గ్రామ ప్రజలు మాత్రం బీసీల వైపే మొగ్గుచూపి బీ సి వాదాన్ని బలపరిచారని తెలిపారు. గ్రామానికి చెందిన కొంతమంది బెదిరింపులకు పాల్పడ్డ ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ప్రజలంతా భారీ మెజార్టీతో గెలిపించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సుద్దాల గ్రామ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని సంపత్ యాదవ్ శ్రీనివాస యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తో పాటు వార్డ్ మెంబర్లు సుద్దాల గ్రామానికి చెందిన యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పేదలకు చుట్టం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయవద్దు

**మహాత్మా గాంధీ పేరు తొలగింపు పై కేంద్రం పునర్ ఆలోచన చేయాలి**

**రాష్ట్రాలపై అదనపు భారం మోపడం సరైనది కాదు**

**జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్**




**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 22 (జనంసాక్షి):** నాడు యూపీఏ ప్రభుత్వ హయంలో ప్రధాని మన్మోహన్ సింగ్ చైర్ పర్సన్ సోనియా గాంధీ అత్యంత ప్రతిష్టాత్మకంగా జాతిపిత గాంధీజీ ని స్ఫూర్తిగా తీసుకొని గ్రామ స్వరాజ్యం తీసుకొచ్చేందుకు గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చారని, ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తాజాగా నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతున్నదని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్ ఆరోపించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం దారుణమని గాంధీజీ పేరును మళ్లీ పెట్టాలని డిమాండ్ చేశారు. సోమవారం సిరాజ్ హుస్సేన్ మీడియాతో మాట్లాడుతూ... ఉపాధి హామీ చట్టం పై కేంద్రం అవలంబిస్తున్న వైఖరిని నిరసించారు. పేద ప్రజలకు ఏడాదిలో వంద రోజులు పని కల్పించాలనే ఉద్దేశంతో ఉపాధి హామీ చట్టాన్ని అప్పటి యూపీఏ ప్రభుత్వం ప్రధాని మన్మోహన్ సింగ్ నేతృత్వంలో పేదలకు చుట్టంగా చట్టం తయారు చేసిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల పేదలు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఆలోచనతో ఉపాధి హామీ చట్టాన్ని అప్పటి యూపీఏ చైర్పర్సన్ సోనియా గాంధీ తీసుకొచ్చారని తెలిపారు. తద్వారా పేదలు గ్రామీణ మహిళలు ఆర్థిక ఉపాధికి ఉపాధి హామీ పథకం ఎంతో దోహద పడిందని తెలిపారు. 2006 ఫిబ్రవరి 2న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని అనంతపూర్ జిల్లాలో అప్పటి యూపీఏ ప్రభుత్వ హయంలో ప్రధాని మన్మోహన్ సింగ్ యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ పథకం గ్రామీణ ప్రాంతాల్లో పెను మార్పులు తీసుకువచ్చిందని గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని చెప్పారు. రెండు దశాబ్దాల పాటు గ్రామీణ జీవితాల్లో వెలుగులు నింపిందని వంద రోజులు పని కల్పించడమే హక్కుగా ఉపయోగపడిందని తెలిపారు. మహిళా సాధికారిత, గ్రామాల్లో ఆస్తుల సృష్టించడంలో వ్యవసాయ సుస్థిరతకు ప్రధానంగా నిలిచిందని నగదు ఆదాయానికి భరోసా కల్పించే చక్కని పథకంగా ఉపాధి హామీ పథకం ప్రయోజనం కలిగించిందని తెలిపారు. దేశంలో కోట్లాదిమంది ఆదాయ వనరులుగా ఈ పథకం నిలిచిందని అనేకమంది శ్రమ దోపిడీ నుంచి విముక్తులు అయ్యారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కార్మిక మార్కెటింగ్ అందించడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పథకం ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరిగాయని చెప్పారు. గ్రామాల్లో నీటి నిల్వల కోసం సాగునీటి నిల్వల కోసం. కుంటలు.. చెక్ డ్యామ్ ల నిర్మాణం గ్రామీణ రహదారుల నిర్మాణం నీటి వసతి కల్పన భూగర్భ జలాల పెంపునకు చర్యలు వ్యవసాయ బావుల పునరుద్ధరణ తో పాటు అనేక కార్యక్రమాలు కింద చేపట్టారని గ్రామాలు కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి చెందాయని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ మహాత్మాగాంధీని పేరు తొలగించిందని మండిపడ్డారు. మహాత్మా గాంధీ పేరు తొలగించి గ్రామీణ బిల్లు పాలసీ పేరిట మరో పేరు పెట్టడం దారుణం అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా మహిళలు అన్ని రంగాల్లో అభ్యున్నతి సాధించారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ బిల్లు కొత్తగా తీసుకురావడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు భారం మోపుతున్నదని తెలిపారు. ఈ పథకంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 60, 40 భరించాలని నిబంధనలు పెట్టడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి 40 శాతం నిధులు భరించాలని లక్ష్యం పెట్టడం దారుణం అన్నారు. ఇప్పటికే రాష్ట్రం ప్రభుత్వాలు అరకొర నిధులతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటే మళ్ళీ కేంద్ర ప్రభుత్వం అదనపు భారం మోపడం సరైనది కాదన్నారు. ఉపాధి హామీ కూలీలకు సాంకేతికంగా బయోమెట్రిక్ జీపిఆర్ఎస్ పెట్టాలని నిబంధన తీసుకురావడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కొత్త కొత్త నిబంధన పెట్టడం వల్ల కూలీలకు అన్యాయం జరుగుతుందని ఆదాయం దక్కనీ పరిస్థితి కల్పించినట్లు అవుతుందన్నారు. కొత్త బిల్లు వల్ల పని అనే హక్కు కూలి నుంచి చేజారి పోతుందని ఈ విషయాలన్నింటినీ కేంద్రం పునః పరిశీలించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మహాత్మా గాంధీ పేరు తొలగింపు పై పునరాలోచన చేయాలని అది చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున పోరాటం చేసి తీరుతుందని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని గ్రామ గ్రామానా ఎండగడతామని ఆరోపించారు.



# కోదాటి సాయి కిరణ్ అను నేను గ్రామ సర్పంచ్ గా!!


**శాసనము ద్వారా ప్రజల ఓట్లతో ఎన్నుకోబడి ప్రమాణం చేయుచున్నాను**



సుల్తానాబాద్, డిసెంబర్ 19(జనంసాక్షి) : మండలంలోని అల్లిపూర్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన కోదాటి సాయి కిరణ్ సోమవారం సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం, పదవి బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా కోదాటి సాయికిరణ్ను గ్రామ పుర ప్రముఖులతో పాటు మహిళలు యువకులు అన్ని వర్గాల ప్రజలు శుభాకాంక్షలు అభినందనలు తెలిపి, ఘనంగా సన్మానించారు. ప్రత్యేక అధికారి సచిన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సర్పంచ్ కోదాటి సాయికిరణ్ మాట్లాడుతూ అల్లిపూర్ గ్రామ ప్రజలకు సేవ చేయడానికి సర్పంచ్ గా పోటీ చేశానని, అల్లిపూర్ గ్రామ ప్రజలకు ఇచ్చినటువంటి ప్రతి హామీని చిత్తశుద్ధితో నెరవేర్చుతానని, గ్రామంలో ఉన్న ప్రతి సమస్యపై స్పందించి ప్రజలకు ఏ కష్టమొచ్చిన అందుబాటులో ఉండి పని చేయడానికి సిద్ధంగా ఉన్నాన న్నారు. గతంలో ఏ విధంగానైతే అందరితో కలిసి మెలిసి ఉన్నాను అదేవిధంగా ఉంటానని స్పష్టం చేశారు. ఉప సర్పంచ్ గా దాడి తిరుపతి ప్రమాణ స్వీకారం చేశారు. వార్డు సభ్యులు, వడ్లకొండ పుణ్యవతి, ముంజాల లావణ్య, బొల్లం వినోద్, కాశి పాక సదయ్య, ఈసారపు స్వరూప, కనకం కార్తీక్, అన్నేడి దిలీప్ తదితరులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అభిజిత్ తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రేగడి మద్దికుంట సర్పంచ్ కు ఘన సన్మానం చేసిన బిఆర్ఎస్ నేతలు

సుల్తానాబాద్,డిసెంబర్ 19(జనంసాక్షి) : మండలంలోని రేగడి మద్దికుంట సర్పంచ్ ఘనవిజయం సాధించి సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని సర్పంచ్ బోయిన లావణ్య శ్రీనివాసులు బి ఆర్ఎస్ యువనేత కనవేన సతీష్, మాజీ కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, లారీ అసోసియేషన్ అధ్యక్షులు కంకణాల తిరుపతి తదితరులు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ లావణ్య తన పదవి కాలంలో రేగడి మద్దికుంట గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



# కూల్చిన స్థలంలోనే దుకాణం నిర్మించాలి..

- **ఎమ్మెల్యే బాధ్యత తీసుకుని బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి..**
- **నియంతృత్వ పాలన సభ్య సమాజం ఖండించాలి..**
- **రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్..**



**గోదావరిఖని, జనంసాక్షి :** ఆకుల మల్లేష్ కు కూల్చిన స్థలంలోనే దుకాణం నిర్మించి ఇవ్వాలని.. ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ బాధ్యత తీసుకుని రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కూల్చిన నిర్మాణ బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. స్థానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నిరసన దీక్ష చేస్తున్న ఆకుల మల్లేష్ దంపతులకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సంఘీభావం తెలిపారు. అనంతరం బి.ఆర్.ఎస్ శ్రేణులతోకలసి గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ధర్నా చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలు కాలంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కూల్చివేతల పర్వం కొనసాగుతుందన్నారు. అభివృద్ధి పేరిట దుకాణాలు కుల్చుతూ వారికి ఎలాంటి ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా సామాన్యుల జీవితాలతో రోడ్డున పడేసారన్నారు. అభివృద్ధి పేరిట కమిషన్ల కోసమే రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కుల్చివేత చేస్తున్నరన్నారు. గతంలో గాంధీనగర్, ఎన్టీపీసి లక్ష్మీ నగర్ ఓల్డ్ అశోక్ టాకీస్ స్థానిక చౌరస్తాలో కుల్చిన దుకణాలకు నష్టపరిహారం చెల్లించాలని, తిరిగి దుకణాలు నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే కారణంగా రోడ్డున పడ్డ లలిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటామని వెల్లడించారు. ఆకుల లలిత న్యాయం కోసం చేస్తున్న పోరాటం ఈ ప్రాంతంలో చాలా కుటుంబాలకు జరిగిన అన్యాయానికి ప్రతినిధిగా పోరాటం చేస్తుందని ఇందుకు అందరూ సహకరించి కూల్చి వేతల కారణంగా రోడ్డున పడ్డ కుటుంబాలు లలితకు మద్దతుగా నిలిచి పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌశిక హరి, గోపు అయులయ్య యాదవ్, కౌశిక లత, పాముకుంట్ల భాస్కర్, కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణ వేణీ, జనగామ కవిత సరోజిని, బాదే అంజలి, బోడ్డుపల్లి శ్రీనివాస్, బుర్రి వెంకటేష్, నారాయణదాసు మారుతి, పిల్లి రమేష్ ,మేతుకు దేవరాజ్, దొమ్మేటి వాసు, జక్కుల తిరుపతి , నీరటి శ్రీనివాస్, కొడి రామకృష్ణ ,చింటూ , కిరణ్ జీ ,యాసర్ల తిమె?తి, కర్రీ ఓదేలు, గుంపుల లక్ష్మి, గుర్రం పద్మ , తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారం సర్పంచ్ ను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు..



**ముత్తారం డిసెంబర్ 22(జనంసాక్షి)**
పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికలలో భాగంగా మండల కేంద్రంలోని గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన ఎన్నికైన సుధాటి రవీందర్ రావు ను బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్బంగా సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి సర్పంచ్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. రాబోయే రోజులలో జరగబోయే అన్ని ఎలక్షన్లలో ఇలాగే బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించే విధంగా సహకారం అందించాలని కోరారు. అనంతరం సర్పంచ్ రవీందర్ రావు మాట్లాడుతూ ఈ విజయం సహకరించిన ప్రతిఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముత్తారం గ్రామ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎలాంటి ఆపద వచ్చిన అండగా ఉంటానని భరోసానిచ్చారు. అంతేకాకుండా గ్రామ అభివృద్ధి ప్రజలు అధికారులు పాలకవర్గ సభ్యులు సంహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గుజ్జుల రాజిరెడ్డి,నూనె కుమార్, నాంసాని సమ్మయ్య, సల్ల సమ్మయ్య, అలువోజు రవీందర్, బాలమల్లు, మల్యాలరాజయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు



## అల్లిపూర్ లో కొలువుదీరిన నూతన పాలకవర్గం

**రాయికల్ డిసెంబర్ (జనంసాక్షి):**
రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో సోమవారం గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారణ చేసింది. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన నూతన సర్పంచ్ ఎంభారీ గౌతమి వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ గురులింగం మఠం వినయ్, వారితోపాటు 13 మంది వార్డు మెంబర్లు, జాగిరి ప్రశాంత్, బర్ల చంద్రశేఖర్ గౌడ్, కల్లెడ గంగాధర్, దొబ్బల లక్ష్మి, ఎంభారీ సాయికుమార్, ఈరవేణి పరుశురాములు, అనుమల్ల రాజుకుమార్, మందుల రాధ, అట్కపురం భావని, ఉరుమడ్ల సంధ్య, ఉరుమడ్ల దీపిక, అత్తినేని వనిత, సుతారి రోజా, ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా వీరిని గ్రామస్తులు అభినందించి, గ్రామభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు.



రేవెలలో ప్రమాణ స్వీకారం చేస్తున్న సర్పంచ్ ,పాలకవర్గ సభ్యులు

## సేవకులుగా పనిచేయాలి

**చొప్పదండి, డిసెంబర్ 22( జనంసాక్షి):**
గ్రామాలలో నిర్వహించిన పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచులు ,ఉపసర్పంచ్లు ,వార్డు సభ్యులు పాలకులుగా కాకుండా సేవకులుగా పనిచేసే గ్రామాలను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పిలుపునిచ్చారు. మండలంలోని రుక్మాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కర్రె ప్రేమలత- శ్రీనివాస్ ,వార్డు సభ్యులు ఉపసర్పంచుల ప్రమాణ స్వీకారం మహోత్సవానికి ఆయన హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికలలో సర్పంచులుగా గెలిచినవారు ఇచ్చిన హామీలు నెరవేర్చి ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే మండలంలోని16 గ్రామ పంచాయతీల లో గ్రామ సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ ,ఉప సర్పంచ్ ,వార్డ్ సభ్యులను ఆయా గ్రామాల పుర ప్రముఖులు, పలు పార్టీల నాయకులు, ప్రజలు ఘనంగా సన్మానించారు.

## వేములవాడ ఏఎస్పీ గా రుత్విక్ సాయి బాధ్యతలు..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22 (జనంసాక్షి)**
వేములవాడ ఏఎస్పీ గా రుత్విక్ సాయి సోమవారం బాధ్యతలు స్వికరించారు. అనంతరం జిల్లా ఎస్పీ మహేష్ బి.గితేను మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అయన అందచేశారు.



## అభివృద్ధిని చూసి పార్టీలోకి వలసలు

**చొప్పదండి ,డిసెంబర్ 22 (జనంసాక్షి):**
తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలను చూసే ఇతర పార్టీల నుండి సర్పంచులు కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మండలంలోని కొలిమికుంటలో సర్పంచ్ గా గెలుపొందిన చొక్కాల తిరుపతి బి ఆర్ ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. సర్పంచ్ తో పాటుఉపసర్పంచ్ పంజాల లక్ష్మణ్ గౌడ్, పాలకవర్గ సభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో నేడు భారాస నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారి సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి అర్హులకు అందించాలని అభివృద్ధి విషయంలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మన కులాన్ని ప్రేమిస్తూ ఇతర కులాలను గౌరవించాలి : నాగెల్ల దేవానంద్

**ముస్తాబాద్ డిసెంబర్ 22( జనంసాక్షి)**
తెలుగు మాదిగ మహాసంఘం ముంబాయి వారి కార్యాలయం కోసం 50000 యాభైవేల రూపాయలు విరాళం ఇచ్చిన దేవానంద్ నాగెల్ల.నూతన సంవత్సర కాలెండర్ ఆవిష్కరణ,నిన్న ఆదివారం రాత్రి ముంబాయి లోని దాదర్ లో గల దేవరాజ్ హాల్ లో జరిగిన తెలుగు మాదిగ మహా సంఘం ముంబాయి వారి 11వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్బంగా సభకు ముఖ్య అతిధి గా హజరైన బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర శాఖ అధ్యక్షులు నాగెల్ల దేవానంద్ మాట్లాడుతూ సమాజం లో ఉన్న ప్రతి కులం దేనికదే ఒక ప్రత్యేకమైనది ప్రతీ కులం ఒక కుల వృత్తితో ఒకరికి ఒకరు తోడై ఉంటారు ప్రతి కులం మరోక కులంతో అనుభందం కలిగి ఉంటుంది. అందుకే ప్రతి ఒక్కరూ తమ కులాన్ని ప్రేమిస్తూనే ఇతర కులాలను గౌరవించాలి అని ఈ సంధర్బంగా మాట్లాడారు. తెలుగు మాదిగ మహ సంఘం ముంబాయి వారు చాలా సంవత్సరాల నుండి ఒక స్వంత కార్యాలయం కావాలి అనే తపనలో ఉన్నామని దానికి సంస్థ వద్ద ఉన్న డబ్బులు సరిపోవు దాతలు ముందుకు రావాలని కోరగా నాగెల్ల దేవానంద్ తమ వంతు సహాయం కింద 50000 యాభైవేల రూపాయలు సభాముఖంగా ప్రకటించారు.ఇది స్ఫూర్తిగా తీసుకున్న తెడ్డు బాబు పోచన్న , జోగు రాజలింగం ఇద్దరూ యాభై , యాభై వేలు ప్రకటించారు. ఇంకా అనేకులు తమ తమ విరాళాలను ప్రకటించారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే 2026 సంవత్సరం క్యాలెండర్ లను దేవానంద్ తో పాటు వేదిక పైన ఉన్న పెద్దల సమక్షంలో ఆవిష్కరణ చేసి సభలో పాల్గొన్న ప్రతిఒక్కరికి నూతన సంవత్సర క్యాలెండర్ అందజేయడం జరిగింది.కాగా ఈ సభకు ఎఓటూఓ టీ టీ ఎం ఎం ఎస్ ఎం మెంబర్ కొమ్ము రంగరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్బంగా కొమ్ము రంగరాజు మాట్లాడుతూ కులం ఐక్యత కోసం పటిష్టత కోసం నేటి యువత, విద్యావంతులు, వ్యాపార రంగంలో ఉన్నవారు తప్పకుండా కృషి చేయాలని అన్నారు.సంస్థ మరో ఫౌండర్ మెంబర్ , సీనియర్ అడ్వయిజర్ నల్లా మల్లికార్జున్ రావు మాట్లాడుతూ మాదిగలు అంటే మహా ఆదిగలు అన్నారు. పురాణ ఇతిహాసల ప్రకారం కూడా మహా ఆదిగలకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. నేటి సమాజంలో అనేక కారణాలతో తక్కువ ఎక్కవ అనే బేదభావం ఉంది. అయినా నేడు అందరూ విద్యావంతులు అవడం మారుతున్న సామాజిక పరిస్థితుల వలన అంబేద్కర్ గారి రాజ్యంగం వలన అనేక మార్పులు జరిగాయి. ఇంకా జరగాల్సి ఉంది అందుకు కులం ఐక్యత చాలా అవసరం అని అన్నారు. సంస్థ అధ్యక్షులు ఎరూల లక్ష్మన్ ప్రారంభ ఉపన్యాసం చేసి సంస్థ చేసిన చేయబోయే అనేక కార్యక్రమాల వివరాలను భవిష్యత్ ప్రణాళిక ను సభికులకు వివరించారు ముంబాయిలోని మాదిగ కులాన్ని ఏకం చేయడం సమిష్టిగా కలిసి పనిచేయడం వారి సమస్యల పట్ల స్పందించి తగిన ప్రోత్సాహం ఇవ్వడమే మా ప్రధాన ఎజెండా అని అన్నారు. సంస్థ ప్రదాన ప్రధాన కార్యదర్శి గంటాని బాలకృష్ణ సూత్రసంచాలన చేసిన విధానం సభికులను ఉత్సాహపరిచిన తీరు ఆకట్టుకుంది. ఇంకా ఈ కార్యక్రమంలో సంస్థ అడ్వయిజర్ తెడ్డు బాబు రాజన్న , కోశాదికారి గంగడోల్ల రాజారామ్, ఉపాధ్యక్షులు ఏనుగంటి నరేంద్ర , ఉపకోశాదికారి మేకలబాబు , కోర్ కమిటీ సభ్యులు నల్లూరి బాబు , జోగు రాజలింగం , తెడ్డు బాబు పోచన్న , దేవేంద్ర ఉల్లేగా, మనిబాబు , చెప్యాల బాబు, సంజయ్ యేమల , రమేశ్ విలేపార్లే తదితరులు పాల్గొనగా 200 నుండి 250 మంది వరకు సభ్యులు పాల్గొన్నారు.



# వేములవాడ భీమన్న ఆలయంలో భక్తుల రద్దీ



**వేములవాడ (జనంసాక్షి):** సమ్మక్కసారలమ్మ అమ్మవార్ల జాతర ప్రారంభం కావడంతో వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయాలైన భీమేశ్వర స్వామి ఆలయం, బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయాల్లో భక్తుల రద్దీ భారీగా పెరిగింది. ఆదివారం నుంచి సోమవారం రాత్రి వరకు భక్తుల సంఖ్య గణనీయంగా నమోదైంది భక్తుల సౌకర్యార్థం ఈ రెండు ఆలయాలను 24 గంటల పాటు దర్శనానికి తెరిచి ఉంచినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. సమ్మక్క సారక్క జాతరకు ముందుగా వేములవాడ రాజన్నను దర్శించుకోవడం భక్తుల ఆనవాయితీ జాతర సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవార్లను, స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుంటున్నారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి ఆలయ ఉద్యోగులకు స్పెషల్ డ్యూటీలు కేటాయించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. దర్శన ఏర్పాట్లు, క్యూలైన్ల నిర్వహణ, శాంతి భద్రతలు, పరిశుభ్రత తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అలాగే క్యూలైన్లలో భక్తులకు తాగునీటి సదుపాయం, ఎండ తీవ్రత నుంచి రక్షణగా టెంట్‌ల ఏర్పాటు, భక్తుల రద్దీ నియంత్రణకు తగిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు.భక్తుల సౌకర్యార్థం శీఘ్ర దర్శనం, అతి శీఘ్ర దర్శనం కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఈవో సూచించారు. స్వయంగా ఆలయానికి చేరుకొని ఏర్పాట్లను పరిశీలించారు.సోమవారం సాయంత్రం వరకు దాదాపు 56,691 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈవో తో పాటు ఏఈఓలు జి. శ్రావణ్ కుమార్, జి. అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, విజయ్ కుమార్, వెల్ది సంతోష్, సీనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివ, సాయి కుమార్, ఓన్నారం భాస్కర్, పురాణం వంశీమోన శర్మ, ఎస్పీఎఫ్ సిబ్బంది ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



## బోయిన్ పల్లి మండలంలో 23 గ్రామాల్లో కొలువుదీరిన కొత్త పాలకవర్గం

**బోయిన్ పల్లి డిసెంబర్ 22 (జనం సాక్షి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలం లోని 23 గ్రామాలలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజల మద్దతుతో ఎన్నికైన నూతన పాలకవర్గం సోమవారం అధికారికంగా కొలువుదీరింది. ఈ సందర్భంగా సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులను ఎంపీడీవో, ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రమాణ స్వీకారం చేపించారు. అనంతరం సర్పంచులు మాట్లాడుతూ నూతన పాలకవర్గం గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధిదీపాలు, డ్రైనేజీ వ్యవస్థల మెరుగుదలతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాలను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం అవసరమని సర్పంచులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# కొలువు దీరిన బద్దిపల్లి గ్రామ పంచాయతీ పాలక వర్గం

### సర్పంచ్ గా తాండ్ర శ్రీనివాస్, ఉప సర్పంచ్ గా వైద తిరుపతి బాధ్యతల స్వీకరణ



**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 22 (జనంసాక్షి):** కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన తాండ్ర శ్రీనివాస్, వార్డ్ సభ్యులు సోమవారం రోజున, గ్రామ పంచాయతీ కార్యాలయం లో జరిగిన సమావేశం లో సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ వైద తిరుపతి, వార్డ్ సభ్యులు ఉప్పు నర్సమ్మ-మల్లయ్య, మొదంపల్లి శ్రీమాన్, తాండ్ర కవిత మహిపాల్, గర్రెపల్లి వెంకటేష్, రాచమల్ల స్రవంతి-రాజిరెడ్డి, కోడూరి శ్రీనివాస్, మేడిమంగ చంద్రయ్య లను గ్రామ కార్యదర్శి కన్యాకుమారి ప్రమాణ స్వీకారం చేపించారు. అనంతరం నూతన పాలక వర్గం సర్పంచ్ తో పాటు, వార్డ్ సభ్యులు పదవి బాధ్యతలు స్వీకరించారు. తదుపరి కొత్తగా ఎన్నికైన పాలక వర్గాన్ని గ్రామ మున్నూరుకాపు సంఘం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తాండ్ర శ్రీనివాస్, ఉప సర్పంచ్ వైద తిరుపతి మాట్లాడారు. బద్దిపల్లి గ్రామ అభివృద్ధి కి నిరంతరం మా పాలక వర్గం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు రాచమల్ల కరుణాకర్, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, ఫీల్డ్ ఆఫీసర్, గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రానాపూర్ నూతన సర్పంచ్‌గా ఇటుకల స్రవంతి శ్రీకాంత్ ప్రమాణ స్వీకారం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రానాపూర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా ఇటుకల స్రవంతి శ్రీకాంత్ సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు తమ పదవులకు ప్రమాణం చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని నూతన పాలకవర్గం పేర్కొంది. గ్రామ పాలనలో పారదర్శకత, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని వారు తెలిపారు. నూతన సర్పంచ్ దంపతులను అల్ట్రాటెక్ కార్మిక సంఘం యూనియన్ అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్ బయ్యపు మనోహర్ రెడ్డి తో పాటు, బంధువులు శ్రేయభిలాషులు సర్పంచ్ దంపతులకు పూలమాలలు సాల్వాలతో ఘనంగా సత్కరించారు.

# కొలువుదీరిన గ్రామ సర్పంచులు పాలకవర్గం

**వీణవంక డిసెంబర్ 22 (జనం సాక్షి)**

వీణవంక ఇటీవల డిసెంబర్ 17న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన గ్రామ పంచాయితీ పాలకవర్గం సోమవారం కన్నుల పండుగ వాతావరణంలో ఆనందోత్సవ మధ్యలో కొలువుదీరింది. మండలంలో మొత్తం 26 గ్రామ పంచాయితీలకు గాను ఒకటి ఏకగ్రీవం కాగా మిగిలిన 25 గ్రామ పంచాయితీలకు ఎన్నికలు జరుగగా గెలుపొందిన సర్పంచ్లు, ఉపసర్పంచ్లు,వార్డు సభ్యులు పదవీబాధ్యతలు స్వీకరించారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్లు నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ గా జడల రమేష్,కనపర్తి గ్రామ సర్పంచ్ మహాకళ ఉమ శ్యాంసుందర్ రెడ్డి, వల్బాపూర్ గ్రామ సర్పంచ్ అందె శ్రీమతి కుమార్,పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గా గజ్జెల మొగిలయ్య, శ్రీరాములపెట్ గ్రామ సర్పంచ్ గా తిరుపతిగౌడ్,మామిడాలపల్లి గ్రామ సర్పంచ్ గా చంద్రమౌళి,గన్మకుల సర్పంచ్ గా గాజుల శంకర్,బొంతుపల్లి గ్రామ సర్పంచ్ గా బావు సంపత్, వీణవంక గ్రామ సర్పంచ్ గా దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్,హిమ్మత్ నగర్ గ్రామ సర్పంచ్ గా జడల శ్రీకాంత్,కొండపాక సర్పంచ్ గా వీరస్వామి,లక్ష్మక్క పల్లి గ్రామ సర్పంచ్ గా గెల్లు శ్రీనివాస్ యాదవ్, గ్రామ సర్పంచ్ గా రామిడి సంపత్ రెడ్డి, బేతిగల్ గ్రామ సర్పంచ్ గా చొప్పరి సారమ్మ,రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గా కర్ర విజయ భగవాన్ రెడ్డి,దూడపాక శ్రీవేణి రాజు,కోర్కల్ గ్రామ సర్పంచ్ గా పూదరి రమ్యకృష్ణ అనిల్,దేశాయిపల్లి గ్రామ సర్పంచ్ గా యాసర్ల శ్రీనివాస్,మల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గా కొలిపాక రజిత,కిష్టంపేట్ గ్రామ సర్పంచ్ అప్పల తిరుమల,ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ గా మెతుకు కుమార్ రెడ్డి, ఎల్బాక గ్రామ సర్పంచ్ గా నల్లగోని సరోజన,గంగారం సర్పంచ్ గా తనకు సంధ్య,నరసింహులపల్లి గ్రామ సర్పంచ్ గా మాదాజీ,బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ గా మండల కుమార్,మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ గా కలకొండ సరోజన లు పదవీ బాధ్యతలు స్వీకరించగా గ్రామస్థులు ఘనంగా సన్మానించారు.అనంతరం హిమ్మత్ నగర్ గ్రామంలో సర్పంచ్ జడల శ్రీకాంత్ గ్రామంలోని పూరవీధుల గుండ డప్పు చప్పులతో భారీ విజయోత్స ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్లు,వార్డు సభ్యులు, నాయకులు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన కన్నాల గ్రామ పంచాయతీ నూతన పాలక వర్గం




**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కన్నాల గ్రామ పంచాయతీలో సర్పంచ్ మల్క రామస్వామి గ్రామ ప్రజల సమక్షంలో సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచ్, ఉప సర్పంచ్ తో పాటు వార్డు సభ్యుల చేత ప్రత్యేక అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. గ్రామ ప్రజలు, మద్దతు దారులు పూల మాలలతో,శాలువాలతో సత్కరించారు, పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్క రామస్వామి మాట్లాడుతూ.. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , రామగుండం ఎమ్మెల్యే ,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రాజ్ ఠాగూర్ మక్కాన్ ,టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆశీస్సులతో ,గ్రామ ప్రజలందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని, ప్రజలు నా మీద నమ్మకంతో ఓటు వేసి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధిని ఎవరు ఆపలేరు

**ఉపాధి హామీ పథకం గ్రామాలకు వరం**

**ప్రభుత్వ విధి విధానాల కనుగుణంగా పాలన సాగాలి**

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**రాయికల్ డిసెంబర్ 22(జనం సాక్షి):**
పంచాయతీలు కేవలం ఎన్నికలకే పరిమితం కాకుండ 73వ రాజ్యాంగ సవరణకు అనుగుణంగా జనాభా ప్రాతిపదికన గ్రామపంచాయతీలకు ఢిల్లీ నుండి నేరుగా అభివృద్ధికి నిధులు వచ్చేలా రూపకల్పన చేసింది నాటి ప్రధాని రాజీవ్ గాంధీ అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం రాయికల్ మండలంలో అల్లిపూర్, ఉప్పు మడుగు,అయోధ్య, మైతాపూర్ గ్రామాల్లో సర్పంచ్ ప్రమాణ స్వీకరణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ... నేను లేనిది గ్రామాల అభివృద్ధి ఎక్కడినుండి చేస్తారని అనేటోళ్లు ఉన్నారని, మీ ఓట్లప్పుడు అడ్డుగా తిరిగారని పరోక్షంగా ఆరోపించారు.గ్రామపంచాయతీ అభివృద్ధికి సంబంధించిన నిధులు ప్రత్యక్షంగా కేంద్రం 15 ఆర్థిక నిధులు, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ నుండి, గ్రామాల అభివృద్ధికి వరం లాంటి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి గ్రామపంచాయతీల అభివృద్ధి జరుగుతుందని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గ్రామాల్లో కూలీలకు ఉపాధి కల్పించాలని, పల్లెలు అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసిందన్నారు. ఈ పథకం తోనే గ్రామాల్లో హరితహారం,డంపింగ్ యార్డ్,వైకుంఠధామం,సిసి రోడ్లు,మరుగుదొడ్లు,పాఠశాల భవనం నిర్మాణం లాంటి పనులను చేపట్టినట్లు తెలిపారు. గతంలో లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో మక్కల కొనుగోలు చేపట్టామని ఎకరాకు 18 క్వింటాళ్లు సూచించడంతో అధిక దిగుబడితో రైతులు నష్టపోతున్నారని మొక్కజొన్న రైతుల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఎకరాకు 25 క్వింటాళ్లు మక్కలను కొనుగోలు చేపట్టాలని ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి సంబంధిత వ్యవసాయ శాఖ మంత్రి కి లేక రాయడంతో ప్రభుత్వం నిర్ణయంతో మక్కలు ఎకరాకు 25 క్వింటాళ్లు కొనుగోలు చేపట్టడం జరిగిందన్నారు.నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ లను మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య,మాజీ జెడ్పిటిసి గోపి మాధవి రాజారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, నూతన సర్పంచులు తలారి నాగమణి రాజేష్,ఏంబారి గౌతమి, కొత్తకొండ రోజా, సిరిపురం లక్ష్మి, బోదాసు చంద్రశేఖర్, ఆకుల అంజయ్య గౌడ్,పరాచ శంకర్, నాయకులు తంగెళ్ల రమేష్, మహిపాల్ రెడ్డి, నరసయ్య, భూమయ్య, అత్తినేని గంగారెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా అధ్యక్షున్ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

రాయికల్ డిసెంబర్22 (జనం సాక్షి):
నూతనంగా ఎన్నికైన జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య సర్పంచుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి సోమవారం రాయికల్ కు రాగ మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,మాజీ సర్పంచ్ తంగేళ్ల రమేష్, హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,బాపురపు నరసయ్య, బత్తిని భూమయ్య,షాకీర్,మోబిన్,రాకేష్,మంద రమేష్, రాజారెడ్డి, నరేష్,అశోక్, గోపాల్, రవీందర్,నాగరాజు,సాయి,శివ,రాజీవ్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పురోభివృద్ధికి టిబిజికెఎస్ యూనియన్ నిర్మాణాత్మకంగా పని చేయాలి

**ప్రాజెక్ట్ అధికారి, మేనేజర్ కి టీబీజీకేస్ నూతన కమిటీ పరిచయ కార్యక్రమం**







**జనం సాక్షి రామగిరి:**
సింగరేణి సంస్థలో గతంలో గుర్తింపు సంఘంగా అనుభవం కలిగిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు కార్యకర్తలు కార్మికుల సంక్షేమానికి మరియు నిర్దేశిత బొగ్గు ఉత్పత్తికి కంపెనీ పురోభివృద్ధికి సైతం నిర్మాణాత్మక పాత్ర పోషించాలని ఓసీపీ-1 ప్రాజెక్టు అధికారి ప్రవీణ్ వి ఫాటింగ్ పేర్కొన్నారు. సోమవారం ఓసిపి-1 నూతన పిట్ కమిటీని ప్రాజెక్ట్ అధికారి తో పాటు కాలరీ మేనేజర్ రావుల పాపయ్య, సంక్షేమాధికారి సాయి స్వరూప్ లకు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆర్జీ-3 ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య నూతన కమిటీ సభ్యులను పరిచయం చేశారు. ఓసీపీ-1 పిట్ సెక్రటరీ గా గిటుకు శ్రీనివాస్ , నాన్ ఆపరేషన్ ఫిట్ సెక్రటరీ భోగం పూర్ణాకర్, సెంట్రల్ కమిటీ నాయకులు జి.చంద్రశేఖర్, బోయినపల్లి శ్రీకాంత్ రావు తో పాటు సభ్యులను పరిచయం చేశారు. అసిస్టెంట్ పిట్ సెక్రటరీలుగా చెలిమెల శ్రీనివాస్, సైన్ల సత్యనారాయణ, కే.మల్లేశం, షిప్టు, సెక్షన్ ఇంచార్జిలుగా దురికి తిరుపతి, అబ్దుల్ కమర్, ఎండి.షఫీక్, కొండా రవి, డి.శ్రీనివాస్, ఎం.నర్సింగరావు, బి.బాబురావు, జి.తిరుపతి, ఎస్వి రావు, తో పాటు జాయింట్ సెక్రటరీలుగా మండల శ్రీనివాస్, గరిమెల రవీందర్, ఠాకూర్ రూపేష్ సింగ్, జె.సాయికుమార్, కుంట సత్యం, పి శ్రీకాంత్, కె.వి రాఘవరెడ్డి,కూతాటి వెంకటయ్య, సిహెచ్ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సముద్రాల మహేందర్, నరివేడ్డి రవీందర్, కొండ తిరుపతి, అంబాల కొమరయ్య, వేణుగోపాల్ రెడ్డి, కే కొమ్మాలు, సిహెచ్ కుమార్, బ్రాంచ్ కమిటీ మెంబర్లు తొగరి ప్రవీణ్, నల్ల అశోక్, అల్లం తిరుపతి, మైపాల్ రెడ్డి, వేగోళం మల్లయ్య, అదే విధంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రాజెక్ట్ అధికారి ప్రవీణ్ ఫాటింగ్ కు ఘనంగా స్వాగత సత్కారం నిర్వహించి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు . ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధికారంలో ఉన్న సందర్భంలో కార్మికుల సంక్షేమం కోసం మరియు కంపెనీ అభివృద్ధికి చేసిన కృషిని ఇప్పటికీ అందరూ మెచ్చుకుంటున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పింగిలి సంపత్ రెడ్డి, సెంట్రల్ నాయకులు దేవ శ్రీనివాస్ ,పాశం శ్రీనివాస్ రెడ్డి , మాదారపు కేశవరావు, గట్టు శ్రీనివాస్, వివి గౌడ్, పూసల శేఖర్, గండి శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయ అభివృద్ధికి నూతన వార్డ్ మెంబర్ విరాళం

**50 వేల చెక్కును సర్పంచ్ జంగం అంజయ్య కు అందజేత**



**బోయిన్ పల్లి డిసెంబర్ 22 (జనం సాక్షి)**
నూతనంగా ఎన్నికైన రెండో వార్డ్ మెంబర్ మంద వెంకటేష్ గ్రామంలోని హనుమాన్ దేవాలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందించారు. దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలకు 50 వేల రూపాయల చెక్కును గ్రామ సర్పంచ్ జంగం అంజయ్య కు ప్రజల సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ, గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత బలోపేతం కావాలన్న ఉద్దేశంతో ఈ విరాళం అందజేశానని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో దేవాలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దే కార్యక్రమాలు చేపడతామని అన్నారు.సర్పంచ్ అంజయ్య మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులు ఇలాంటి సేవాభావంతో ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. హనుమాన్ దేవాలయ అభివృద్ధికి వచ్చిన నిధులను పారదర్శకంగా వినియోగించి అవసరమైన పనులు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందుల గంగారెడ్డి వార్డు సభ్యులు ఎండి బాబు, పుష్పలత రమాదేవి, సుమలత, వినోద, వంశీకృష్ణ, గ్రామ పెద్దలు, పంచాయతీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# దేగం గ్రామ అభివృద్ధికి పాటుపడుతా..

**- ప్రమాణ స్వీకారంలో గ్రామ సర్పంచ్ ఇట్టడి లింగారెడ్డి**

**ఆర్మూర్, డిసెంబర్ 22 ( జనంసాక్షి):**
ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి పాటుపడుతానని దేగం గ్రామ సర్పంచ్ ఇట్టడి లింగారెడ్డి చెప్పారు.ఆలూర్ మండలం దేగాం గ్రామపంచాయతీలో సోమవారం మండల వ్యవసాయ శాఖ అధికారి రాంబాబు సర్పంచ్ లింగారెడ్డితో ప్రమాణ స్వీకారం చేయించారు.సర్పంచ్,ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులకు గ్రామస్తులు పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు నామీద నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. నా మీద ఉన్న నమ్మకాన్ని మమ్ము చేయకుండా అన్ని పార్టీల నాయకులు, మహిళలు, యువకులు, రైతుల సలహాలు సూచనలతో గ్రామ అభివృద్ధికి పాటుపడతానని చెప్పారు. గ్రామంలో మౌలిక వసతులు, సదుపాయాలకు మొదటి ప్రాధాన్యతనిస్తూ ఆ దిశగా కృషి చేస్తానన్నారు.ఈ సమావేశంలో ఉపసర్పంచ్ ధర్మపురి, గ్రామ కార్యదర్శి నవీన్ కుమార్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



జనంసాక్షి


# ఉద్యోగుల సహనాన్ని పరీక్షించవద్దు - ఉద్యమాలు మాకు కొత్తకాదు

## రాష్ట్ర జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ హెచ్చరిక

**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 22 (జనంసాక్షి):**

కరీంనగర్ జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ను జిల్లా జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి, డీఏలు, పీఆర్సీ, హెల్త్ కార్డులు, పెండింగ్ బిల్లులు, సిపిఎస్ రద్దు – ఓపీఎస్ పునరుద్ధరణ తదితర పెండింగ్ సమస్యలపై విపులంగా ప్రస్తావన తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, గతంలో ఉద్యోగుల కోసం ప్రభుత్వం ద్వారా రూ. 4,000 కోట్లను ఇప్పించామని, త్వరలోనే మరో రూ. 700 కోట్లు మంజూరుకు ప్రతిపాదనలు పంపినట్లు, అలాగే సరెండర్ లీవ్ చెల్లింపులకూ చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం ఉద్యోగుల పెండింగ్ బిల్లులు నెలకు సగటున రూ. 700 కోట్లు పెరుగుతున్న నేపథ్యంలో, వాటిని నియంత్రించేందుకు నెలకు కనీసం రూ. 1,500 కోట్లు విడుదల చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వాన్ని కోరినట్లు వెల్లడించారు. అలాగే, ఉద్యోగుల హెల్త్ కార్డుల విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా కసరత్తు చేస్తోందని, వచ్చే వారం జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, అందులోనే హెల్త్ కార్డులపై స్పష్టమైన ప్రకటన చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా జేఏసీ నాయకులు ఈ సందర్భంగా



మాట్లాడుతూ, ఉద్యోగులంతా తీవ్ర అసంతృప్తితో, ఆవేదనతో ఉన్నారని, ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని, పిల్లల పెళ్లిళ్లు చేయలేక, అప్పులు తీర్చలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితులు ఉన్నాయని రాష్ట్ర జేఏసీ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ పరిస్థితిని తక్షణమే పరిష్కరించాలని కోరారు. దీనిపై స్పందించిన మారం జగదీశ్వర్, ఉద్యోగుల సమస్యలు త్వరలో పరిష్కారం కాకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన కార్యాచరణ ప్రకటిస్తామని, ఇది చాలా సీరియస్ అంశమని, ప్రభుత్వం ఉద్యోగుల సహనాన్ని పరీక్షించవద్దని, ఉద్యమాలు మాకు కొత్తకాదు అని గట్టిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కన్వీనర్, పీజీవోల జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాగి శ్రీనివాస్, కార్యదర్శి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి, పీఆర్‌టీయూ అధ్యక్ష కార్యదర్శులు కరుణాకర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, గోనె శ్రీనివాస్, విజయేందర్ రెడ్డి, శ్యాం కుమార్, విద్యాసాగర్, దివాకర్ తదితర వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవాలలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి

**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 22(జనంసాక్షి):**

సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవాలలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేద్దామని నిధులు తీసుకురావడంలో తమవంతు సహకారం అందిస్తానని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. కొత్తపల్లి మండలం ఎల్గందల్, కరీంనగర్ రూరల్ మండలం బహదూర్ఖాన్ పేట్, చామన్ పల్లి, చర్లభూత్కూర్, దుబ్బపల్లి, ఫకీర్ పేట్,జూబ్లీ నగర్, ఎలబోతారం గ్రామాల్లో సుడా చైర్మన్ పాల్గొన్నారు. మిగితా గ్రామాల సర్పంచులు ఆహ్వానించినప్పటికీ సమయాభావం వల్ల హాజరుకాలేకపోయారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాంరెడ్డి రాంరెడ్డి, పిట్టల రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గునుకులపల్లే సర్పంచ్ గా నాడు భార్య.. నేడు భర్త ప్రమాణస్వీకారం..

- నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన పలువురు..
- గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని సర్పంచ్ మధుసూదన్ రెడ్డి వెల్లడి..

**చిగురుమామిడి డిసెంబర్ 22 (జనంసాక్షి):**

మండలంలోని గునులపల్లె గ్రామపంచాయతీ సర్పంచ్ గా గతంలో గునుకుల అమూల్య సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించి ఐదు సంవత్సరాల పాటు అద్భుతమైన పాలన ప్రజలకు అందించగా,నేడు అదే స్థానంలో సర్పంచ్ గా గుణుకుల మధుసూదన్ రెడ్డి సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు.గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణంతోపాటు,నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం చేపట్టి నూతన గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించడంతో ప్రజలు మరోసారి తమ కుటుంబానికే సర్పంచ్ గా బాధ్యతలు అప్పగించారు.సోమవారం పండుగ వాతావరణంలో సర్పంచ్ గా గునుకుల మధుసూదన్ రెడ్డి, ఉపసర్పంచ్ గా గునుకుల లతతోపాటు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.చిగురుమామిడి ఎంపీడీవో విజయ్ కుమార్ పాలకవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సర్పంచ్ మధుసూదన్ రెడ్డిని శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి జిల్లాకి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ మధుసూదన్ రెడ్డి తెలిపారు.కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో తన గ్రామానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని సర్పంచ్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బరిగెల మోహన్,బరిగెల మమత,కూన రామస్వామి,బత్తిని కుమారస్వామి,గునుకుల చంద్రశేఖర్ రెడ్డి,గునుకుల సావిత్రి,కున రాజయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్,మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను మేడిపల్లి తీవ్రంగా ఖండించారు

## చొప్పదండి ఎమ్మెల్యే , కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం..

**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 22(జనంసాక్షి):**

మాజీ ముఖ్యమంత్రి , బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ చొప్పదండి ఎమ్మెల్యే , కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం తీవ్రంగా స్పందించారు. కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి వర్ధంతి కార్యక్రమానికి హాజరైన మేడిపల్లి సత్యం ఈ సందర్భంగా మాట్లాడుతూ... భవిష్యత్తులో ఏ ఎన్నిక జరిగిన కాంగ్రెస్ పార్టీ అప్రతిహతంగా గెలవబోతుందన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన గ్లోబల్ సమిట్ ద్వారా రేవంత్ రెడ్డి ప్రతిష్ట మన దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోయిందని, వచ్చే ప్రతి ఎన్నికలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో మేము అన్ని స్థానాలను కైవసం చేసుకుంటామన్నారు. బిఆర్ఎస్ పార్టీ తమ ఇంటిని చక్కదిద్దుకోవాలి, వారి ఇంటి కలహాలను తెలంగాణ ప్రజలపై రుద్ద వద్దు, కెసిఆర్ కుమార్తె కవిత కెసిఆర్ హయాంలో బిఆర్ఎస్ చేసిన అన్యాయాలను, అక్రమాలను బయటపెడుతుందని, దాని పై నోరు విప్పండని పేర్కొన్నారు. కేటీఆర్, హరీష్ రావు చెరోవైపు బిఆర్ఎస్ పార్టీని చీల్చాలని చూస్తున్నారని, కెసిఆర్ హడావుడిగా ఆ పార్టీని కాపాడుకోవాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై పూర్తి విశ్వాసంతో ఉన్నారని,కెసిఆర్ ఎప్పుడు ఒప్పుకున్నా అసెంబ్లీని సమావేశపరిచి పదేళ్ల పాలనలో టిఆర్ఎస్ చేసిన పనులపై, కాంగ్రెస్ ప్రజా పాలన పనుల పై అన్ని స్థాయిల్లో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పారని,కాంగ్రెస్ పార్టీ చేసిన రుణ మాఫీ పై కానీ, మేము చేసిన అభివృద్ధిపై గానీ, రాష్ట్రంలో నియోజకవర్గాల వారీగా బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన దళిత బంధు పై కానీ చర్చించేందుకు మేము




సిద్ధమని, బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న రాజకీయ డ్రామాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, డీసీసీ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో భాగస్వాములమవుదాం - గగ్గుపల్లి సర్పంచ్ కొండి నడిపి గంగాధర్

**ఆర్మూర్,డిసెంబర్ 22 (జనంసాక్షి):**



గ్రామస్తులందరూ పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సర్పంచ్ కొండి నడిపి గంగాధర్ అన్నారు.ఆలూర్ మండలం గగ్గుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. గెలిచిన కార్యవర్గాన్ని గ్రామస్తులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నికలలో గ్రామస్తులందరూ భారీ మెజార్టీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామస్తులు ఏ నమ్మకంతో గెలిపించారో ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామంలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికలు అయిపోయినందున గ్రామస్తులందరూ పార్టీలకు అతీతంగా కలిసివచ్చి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని చెప్పారు. మొదట గ్రామంలోని ప్రధాన సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ పాత గంగామణి, మాజీ సర్పంచ్ రాస జగదీష్, మాజీ ఉపసర్పంచ్ గంగాధర్, గ్రామ కార్యదర్శి కిషోర్ రాజ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

# విపత్తులపై విజయవంతంగా ముగిసిన మాక్ ఎక్సర్ సైజ్

**నిశితంగా పర్యవేక్షణ జరిపిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించిన రెస్క్యూ బృందాలు**





**బోధన్, డిసెంబర్ 22 ( జనంసాక్షి ) :** వరదలు, విపత్తులు సంభవించిన సమయాలలో చేపట్టాల్సిన తక్షణ చర్యలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల విషయంలో సన్నద్ధతను తెలుసుకునేందుకు వీలుగా సోమవారం నిజామాబాద్ జిల్లాలో చేపట్టిన మాక్ ఎక్సర్ సైజ్ విజయవంతంగా కొనసాగింది. జిల్లా పాలనాధికారి టి.వినయ్ కృష్ణారెడ్డి పర్యవేక్షణలో మూడు చోట్ల ఏకకాలంలో నిర్వహించిన కార్యక్రమాలు విపత్తుల నిర్వహణలో జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సమాయత్తం అయి ఉందన్న విషయాన్ని ప్రయోగాత్మకంగా నిరూపించాయి. విపత్తుల సమయాలలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించేలా మాక్ ఎక్సర్ సైజ్ ద్వారా చేపట్టిన సహాయక చర్యలు వాస్తవికతను మరిపించేలా చేశాయి. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో వ్యవహరిస్తూ, విపత్తుల సమయాలలో ఏవిధంగా వ్యవహరించాలన్నది కళ్ళకు కట్టినట్టు ఆచరణాత్మక రూపంలో చేసి చూపించారు. డ్రోన్ లు, వాటర్ బోట్ లు, అంబులెన్స్ లు, అగ్నిమాపక శకటాలు, ఇతర అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ చేపట్టిన సహాయక చర్యలు విపత్తుల నిర్వహణపై సన్నద్ధతను చాటిచెబుతూ ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందింపజేశాయి. ఆయా శాఖల అధికారులతో పాటు ఎస్.డీ.ఆర్.ఎఫ్, ఎన్.సీ.సీ, ఆపదమిత్ర వాలంటీర్లు మాక్ డ్రిల్ విజయవంతానికి దోహదపడ్డారు. తెలంగాణ వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు మిగులు జలాలు నిలిచి ఉండే మంజీరా తీర ప్రాంతమైన బోధన్ మండలం హంగర్గ శివారుతో పాటు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఖిల్లా రఘునాథ చెరువు వద్ద మూడు చోట్ల ఏకకాలంలో విపత్తుల నిర్వహణపై మాక్ ఎక్సర్ సైజ్ జరిపారు. హంగర్గ వద్ద జరిగిన కార్యక్రమాన్ని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. వరద జలాలు గ్రామాన్ని ముంచెత్తే ప్రమాదం తలెత్తిన సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, చేపట్టాల్సిన తక్షణ చర్యలను వాస్తవిక రూపంలో మాక్ ఎక్సర్ సైజ్ ద్వారా చేసి చూపించారు. ముంపు ప్రభావానికి గురి అయిన వారిని బోట్లు, అంబులెన్స్ లు, ఇతర వాహనాలలో కోప్పర్గా గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస శిబిరానికి తరలించి సహాయక చర్యలు చేపట్టిన దృశ్యాలు వాస్తవికతకు అద్దం పట్టాయి. వైద్య శిబిరాలను నెలకొల్పి ఆరోగ్య సేవలు అందించడం తదితర సహాయక చర్యలను కలెక్టర్ తో పాటు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎగువన గల విష్ణుపురి, నిజాంసాగర్, గడ్డెన్నవాగు ప్రాజెక్టుల నుండి వచ్చే వరద జలాల ప్రవాహాన్ని కలెక్టర్ స్వయంగా ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తదనుగుణంగా చర్యలకు ఆదేశించారు. సమాచారాన్ని ఉన్నతాదికారులకు వివరిస్తూ, తక్షణ చర్యల కోసం అవసరమైన సహాయాన్ని కోరారు. ప్రజలతో పాటు మూగజీవాల ప్రాణాలను కాపాడేలా చర్యలను పర్యవేక్షిస్తూ, రిలీఫ్ క్యాంప్ ను సందర్శించి బాధితులకు అందిస్తున్న తోడ్పాటు, వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎగువ నుండి వచ్చే వరద ఉధృతికి తగినట్టుగా ఎస్సారెస్పి ప్రాజెక్టు నుండి దిగువ గోదావరిలోకి నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకున్నారు. మాక్ డ్రిల్ సందర్భంగా ఈ తరహాలో అన్ని వాస్తవ రూపంలో చర్యలు తీసుకోవడం మాక్ ఎక్సర్ సైజ్ ప్రాధాన్యతను చాటింది. ఈ కార్యక్రమం ప్రాధాన్యతను గుర్తించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్ని శాఖల అధికారులను సమాయత్తం చేస్తూ, ముందస్తుగానే పక్కా పర్యవేక్షణతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయడం సత్ఫలితాలు అందించింది. మాక్ ఎక్సర్ సైజ్ నిర్వహణ తీరును పరిశీలించేందుకు హైదరాబాద్ నుండి ప్రత్యేకంగా విచ్చేసిన అబ్జర్వర్ పి.సురేష్ కుమార్ వాస్తవికతను మరిపించే విధంగా కొనసాగిన సహాయక చర్యలను చూసి సంతృప్తి వెలిబుచ్చారు. ఆశించిన దానికంటే మరెన్నో రెట్లు ఎక్కువగా విపత్తుల నిర్వహణపై సహాయక చర్యలను కళ్ళకు కట్టినట్టు మాక్ డ్రిల్ ద్వారా చేసి చూపించారని జిల్లా యంత్రాంగాన్ని, అధికారులను అభినందించారు. ఆకస్మిక వరదలు, విపత్తులు సంభవించిన సమయాలలోనూ వాటిని ధైర్యంగా ఎదుర్కొంటారనే నమ్మకాన్ని మాక్ ఎక్సర్ సైజ్ ద్వారా కలిగించారని, ఈ కార్యక్రమం నిర్వహణ సందర్భంగా ఎక్కడ కూడా ఎలాంటి లోటుపాట్లు, తప్పిదాలు జరుగలేదని అన్నారు. ఇదే తరహా స్ఫూర్తిని కొనసాగిస్తూ, విపత్తుల నిర్వహణపై ఎప్పటికప్పుడు ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటూ సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయాలలో సమర్ధవంతంగా సేవలు అందించాలని సూచించారు. మాక్ ఎక్సర్ సైజ్ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ప్రజాప్రతినిధులు ప్రజల నమ్మకాన్ని సాధించాలి:టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్



**బోధన్, డిసెంబర్ 22 ( జనంసాక్షి ) :** నూతనంగా ఎన్నిక అయిన ప్రజా ప్రతినిధులు ప్రజల నమ్మకాన్ని సాధించి గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్ పిలుపునిచ్చారు. ఆదివారం బోధన్ ఉమ్మడి మండలంలో కొలువుతీరిన సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారంతో బోధన్ ఉమ్మడి మండలాల్లోని గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన వివరించారు. అయితే నూతన ప్రజాప్రతినిధులు ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లంగ్డాపూర్ సర్పంచ్ బెల్లిడిగ శోభారాణి ప్రభాకర్, ఉప సర్పంచ్ సాయిలు, ఎంపీఓ, గ్రామ కార్యదర్శి ప్రవీణ్ తోపాటు గ్రామస్తులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెంటాకుర్దు పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశం



బోధన్, డిసెంబర్ 22 ( జనంసాక్షి ) : వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారి సామర్థ్యాలను అభివృద్ధి చేసే దిశగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని బోధన్ మండల విద్యాధికారి నాగయ్య అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెంటకుర్దులో నిర్వహించిన ప్రాథమిక పాఠశాల సముదాయ (కాంప్లెక్స్) సమావేశాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిలోని అంతర్లీన ప్రతిభను గుర్తించి అన్ని సామర్థ్యాలు సాధించే విధంగా బోధన జరగాలని సూచించారు. విద్యార్థుల భావవ్యక్తీకరణ నైపుణ్యాలు పెంపొందేలా వారిని తయారు చేయాలని, బేస్లైన్ టెస్ట్ మరియు మిడిల్ లైన్ టెస్ట్ వివరాలను తప్పనిసరిగా ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లా ప్రత్యేక బృందం ప్రతి పాఠశాలను సందర్శించి పరిశీలన చేస్తుందని చెప్పారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధన అందించాలని, నాణ్యమైన విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెంటకుర్తి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రత్నాకర్ గారు, కాంప్లెక్స్ సెక్రటరీ గంగాధర్ గారు, కాంప్లెక్స్ సీఆర్పీ విజయ్, ఉపాధ్యాయులు హరీష్, సుదర్శన్, కార్తీక్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల ప్రమాణ స్వీకారం




**శంకరపట్నం డిసెంబర్ 22 (జనంసాక్షి)** శంకరపట్నం మండలంలోని 27 గ్రామపంచాయతీలలో సోమవారం నూతన పాలకవర్గం కొలువు దిగింది. మండలం కేంద్రమైన కేశవపట్నం గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గా గోదారి రాజేంద్రప్రసాద్, ఉప సర్పంచ్ గా ఆకుబత్తిని విజయ్ కుమార్, వార్డు సభ్యులుగా గుర్రం కళావతి, కల్లేపల్లి కిరణ్, పంజాల సంపత్, మొలంగురి సదానందం, మేకల వనిత, గొల్లిపెల్లి శ్రీనివాస్, గోడిశాల విజయ, బొంగోని సుస్మిత, అన్నారపు సరోజన, గోడిశాల రజిత, బొజ్జ సుధాకర్, కల్లూరి పోచయ్య, ఎమ్ డి మోయిన్ లను పంచాయితీ కార్యదర్శి నర్సయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. తాడికల్ గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో వైభవంగా నిర్వహించారు. సర్పంచ్గా దుర్గపు సుజాత, ఉపసర్పంచ్గా వెంగళ ప్రవీణ్లతో పాటు 11 మంది వార్డు సభ్యులతో ఎంపీడీఓ కృష్ణప్రసాద్ ప్రమాణం చేయించారు. గ్రామాభివృద్ధికి నిధుల మంజూరులో పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంబాల్పూర్ సర్పంచ్ గా వడ్లకొండ వెంకటేష్, అంబేద్కర్ నగర్ సర్పంచ్ గా పులికోట ప్రేమలత, ఆమదాలపల్లి సర్పంచ్ గా తాళ్లపల్లి మొగిలి, అరకండ్ల గ్రామ సర్పంచ్ గా నెదురు పవన్, చింతగుట్ట సర్పంచ్ గా కర్క చంద్రశేఖర్ రెడ్డి, చింతలపల్లి సర్పంచ్ గా చింతల లావణ్య, ధర్మారం సర్పంచ్ గా చింతిరెడ్డి పద్మ, గద్దపాక సర్పంచ్ గా కొయ్యడ పరుశరాములు, గొల్లపల్లి సర్పంచ్ గా మాదారపు విద్యాసాగర్ రావు, గూడాటిపల్లి సర్పంచ్ గా పురం అనూష, ఇప్పలపల్లి సర్పంచ్ గా కమల, కాచాపూర్ సర్పంచ్ గా ఊకంటి మాధవి, కల్వల సర్పంచ్ గా దాసరపు అంజలి, కన్నాపూర్ సర్పంచ్ గా నూనె రమ, కరీంపేట సర్పంచ్ గా ఎగ్గని శ్రీలత, కొత్తగట్టు సర్పంచ్ గా మాడ సుజాత, లింగాపూర్ సర్పంచ్ గా మోరే స్వరూప, మక్త సర్పంచ్ గా నీలవేణి మహేష్, మెట్టుపల్లి సర్పంచ్ గా కొయ్యడ కుమార్ యాదవ్, మొలంగూర్ సర్పంచ్ గా పూధరి రాజు, ముత్తారం సర్పంచ్ గా మారవేణి రాజయ్య, నల్ల వెంకయ్య పల్లి సర్పంచ్ గా మేడుదుల నాగలక్ష్మి, రాజాపూర్ సర్పంచ్ గా కొంకటి రవి, వంకాయగూడెం సర్పంచ్ గా వెన్న మల్లేశం, ఏరడపల్లి గ్రామ సర్పంచ్ గా కొయ్యడ రంజిత ప్రమాణ స్వీకారం చెసి సర్పంచులుగా పదవీ బాధ్యతలు చేపట్టారు. వీరితో ఆయా గ్రామాల కార్యదర్శి ప్రత్యేక అధికారులు ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో గ్రామస్తులు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.